నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
నల్లగొండ
ఆదివారం జులై 07, 2024 www.navatelangana.com

నోట్ బుక్స్ పంపిణీ

నవతెలంగాణ-నకిరేకల్



మండలంలోని చందుపట్ల బాలికల ప్రాథమిక పాఠశాల లో లయన్స్ క్లబ్, లయన్స్ నవ్య ఆధ్వర్యంలో 40 మంది విద్యార్థులకు నోటుబుక్స్, పలకలు, పెన్నులు, పెన్సిల్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ అధ్యక్షులు బిచినేపల్లి ప్రకాష్ రావు, లయన్స్ నవ్య అధ్యక్షురాలు నెమరుగమ్ముల రమాదేవి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో లయన్స్, లయన్స్ నవ్య ప్రతినిధులు పద్మ, ఎల్లపు రెడ్డి రఘునమ్మ రామ్మోహన్రావు, సూర్యచంద్రరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కడారు అనిత, ఉపాధ్యాయులు చిక్కుల సుధాకర్, పాఠశాల చైర్మెన్ వరలక్ష్మి పాల్గొన్నారు.

ఎస్ఎఫ్ఐ శిక్షణా తరగతులను జయప్రదం చేయండి

నవతెలంగాణ-కొండమల్లేపల్లి

ఈనెల 13,14,15 తేదీలలో నకిరేకల్ లో నిర్వహించనున్న ఎస్ఎఫ్ఐ జిల్లాస్థాయి విద్యా వైజ్ఞానిక శిక్షణా తరగతులను జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు ఆకారపు నరేష్ అన్నారు. శనివారం పట్టణంలోని స్థానిక క్రాంతి జూనియర్ కళాశాలలో శిక్షణా తరగతుల కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ శిక్షణ తరగతులకు 200 మంది విద్యార్థిని ప్రతినిధులు హాజరవుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం డివిజన్ అధ్యక్షులు రామావత్ లక్ష్మణ్ నాయక్, బుడగ వెంకటేష్ ,చరణ్, ఇది, రాములు, మంజుల, జ్యోతి, బేగం, రవి, విజయ, నవీన్, తదితరులు పాల్గొన్నారు.



సమ్మె ఒప్పందాలను అమలు చేయాలి

- అంగన్‌వాడీ టీచర్స్, హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి. జయలక్ష్మి
- కలెక్టరేట్ ఎదుట దీక్షలు ప్రారంభం

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్



65ఏండ్లు పూర్తయిన అంగన్వాడీ ఉద్యోగులకు వారికి అతి తక్కువ రిటైర్మెంట్ బెనిఫిట్ ఇస్తూ ఇంటికి పంపుతూ ఇచ్చిన జీవో 10ని వెంటనే రద్దు చేయాలని, సమ్మె ఒప్పందాలను అమలు చేయాలని తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి. జయలక్ష్మి డిమాండ్ చేశారు. శనివారం తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు నలగొండ కలెక్టరేట్ ఎదుట దీక్షలు, మహా ధర్నాను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్వాడీ ఉద్యోగుల సమస్యల తో పాటు రిటైర్మెంట్ బెనిఫిట్స్ పెంచాలని 2023 సెప్టెంబర్ 11 నుండి అక్టోబర్ 4 వరకు రాష్ట్రంలో 24 రోజులు నిరవధిక సమ్మె చేశామన్నారు. ఆ సమ్మె సందర్భంగా గత బీఆర్ఎస్ ప్రభుత్వం అంగన్వాడీ టీచర్లకు రెండు లక్షలు, హెల్పర్లకు లక్ష రూపాయలు రిటైర్మెంట్ బెనిఫిట్ పెంచుతామని, పెన్షనర్లకు విఆర్ఎస్ సౌకర్యం కల్పిస్తామని హామీ ఇచ్చిందన్నారు. అనంతరం రాష్ట్రంలో ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సమ్మె సందర్భంగా ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఐసీడీఎస్ మంత్రి సీతక్కకు, ఉన్నతాధికారుల దృష్టికి పలుమార్లు తీసుకెళ్లామన్నారు. గత ప్రభుత్వం జీవో 10 ఇచ్చి తక్కువ బెనిఫిట్ తో బలవంతంగా రిటైర్మెంట్ చేస్తుంటే వ్యతిరేకించామన్నారు. దానిని కాంగ్రెస్ ప్రభుత్వం ఏకపక్షంగా టీచర్లు, హెల్పర్ల మనోభావాలను దెబ్బతీసే విధంగా జీవో 10ని అమలు చేయాలని సర్కులర్ జారీ చేయడం దుర్మార్గమన్నారు. ఈ జీవో అమలు చేయడం ల్లరాష్ట్రవ్యాప్తంగా పదివేల మంది అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ తక్కువ బెనిఫిట్ ఇచ్చి అన్యాయంగా తొలగించడానికి వ్యతిరేకిస్తున్నామని తెలిపారు. ఈ నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. రిటైర్మెంట్ బెనిఫిట్ పెంచుతూ టీచర్‌కు రెండు లక్షలు హెల్పర్ కు రూ.లక్ష పెన్షన్ రూ.8వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ పోరాటాన్ని దశలవారీగా ఈ నెల 10 నుండి 15 వరకు జిల్లా కలెక్టరేట్ల ముందు రిలే నిరాహార దీక్షలు 15,16 తేదీల్లో 48 గంటలు ఎమ్మెల్యే ఇళ్ల దగ్గర ధర్నా చేయాలని పిలుపునిచ్చారు. సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి మాట్లాడుతూ అంగన్వాడీ ఉద్యోగులు 40 ఏండ్ల నుండి పిల్లలకు, తల్లులకు సేవలందించి అనేక అవార్డులు సంస్థకు తీసుకురావడానికి కృషి చేశారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన అందిస్తామని గొప్ప మాటలు చెబుతూ అంగన్వాడీలకు తీవ్ర అన్యాయానికి గురి చేశారని విమర్శించారు. నల్గొండ జిల్లాలో జీవో 10 ద్వారా సుమారు 600 మంది అతి తక్కువ పెన్షన్‌తో రిటైర్ కావలసిన పరిస్థితి వచ్చిందని ఆందోళనకు గురవుతున్నారని అన్నారు. ప్రభుత్వం వెంటనే పునరాలోచన చేసి జీవో 10ను రద్దుచేయాలని డిమాండ్ చేశారు. ఈ నెల 10న అన్ని మండల ప్రాజెక్టు కేంద్రాలలో కోరికల దినంగా పాటిస్తూ ప్రభుత్వ విధానాలను వ్యతిరేకిస్తూ నిరసన ప్రదర్శన చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం డీఆర్ఓ రాజ్యలక్ష్మి వినతిపత్రం అందజేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షులు చినపాక లక్ష్మీనారాయణ, సహాయ కార్యదర్శిలు దండెంపల్లి సత్తయ్య చింతపల్లి బయన్న, తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు పి. నాగమణి, ప్రధాన కార్యదర్శి బి. పార్వతి, వర్కింగ్ ప్రెసిడెంట్ కె. విజయలక్ష్మి, ఉపాధ్యక్షులు మన్నెమ్మ ,పరిపూర్ణ, సహాయ కార్యదర్శి కే. రజిత జిల్లా నాయకులు యాదమ్మ, రాధా బాయ్, లక్ష్మి, ప్రమీల, సైదమ్మ, సునంద, సరిత, నాగమణి, స్వరాజ్యం, స్వప్న, అనిత, సుభాషిని, అరుణ, సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు అద్దంకి నరసింహ, వరికుప్పల ముత్యాలు, ఆదిమల్ల సుధీర్ పాల్గొన్నారు.

మూడు రోజులపాటు ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమం

- కలెక్టర్ సి.నారాయణరెడ్డి

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్



జిల్లాలోని అన్ని మున్సిపాలిటీలు, గ్రామపంచాయతీలలో రానున్న 3 రోజులపాటు ప్రత్యేక పారిశుధ్య డ్రైవ్ నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి ఆదేశించారు. శనివారం ఆయన జిల్లా అధికారులు, మండలాల ప్రత్యేక అధికారులు, గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారులతో గ్రామాలలో స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ పై టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. గ్రామపంచాయతీ ఆవరణ తోపాటు, ఇతర ప్రభుత్వ సంస్థలు, రహదారులకు ఇరువైపులా పిచ్చి మొక్కలు లేకుండా తొలగించాలని, చెత్తా, చెదారాన్ని తీసివేయాలని ఇందుకుగాను గడ్డి, పిచ్చిమొక్కలు తొలగించేందుకు గ్రామపంచాయతీల వారిగా గడ్డి కొత యంత్రాలు కొనుగోలు చేయాలని ఆదేశించారు. బుధవారం వరకు అన్ని గ్రామాల్లోనూ స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ నిర్వహించి శుభ్రంగా ఉంచాలని, గురువారం ప్రజావాణి తర్వాత వీటిని తనిఖీ చేస్తామన్నారు. ఇప్పటికే జిల్లాస్థాయిలో అన్ని కార్యాలయాల ఆవరణలను శుభ్రం చేసే కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. సోమవారం జిల్లా స్థాయి ప్రజావాణి తర్వాత మధ్యాహ్నం మూడు గంటల నుండి నాలుగు గంటల వరకు అన్ని కార్యాలయాలనుఇన్‌చార్జి అధికారులు తనిఖీ చేస్తారని తెలిపారు. ఎక్కడైనా చెత్తా,చెదారం కనిపించినా, కార్యాలయ ఆవరణలో పరిశుభ్రంగా లేనట్లయితే సంబంధిత జిల్లా అధికారులే బాధ్యత వహించాల్సి ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టి. పూర్ణచంద్ర , అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, జిల్లా అధికారులు, మండలాల ప్రత్యేక అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

అంతరాష్ట్ర దొంగల ముఠా అరెస్టు

- ఇద్దరు నిందితుల అరెస్టు, మరో ముగ్గురు కోసం గాలింపు
- వివరాలు వెల్లడించిన ఎస్పీ శరత్ చంద్ర పవార్

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్



జాతీయ రహదారిలో దోపిడీలకు పాల్పడుతున్న పార్థిగ్యాంగ్‌కు సంబంధించి ఇద్దరు సభ్యులను అరెస్టు చేయగా, మరో ముగ్గురి కోసం గాలిస్తున్నా మని ఎస్పీ శరత్ చంద్ర పవార్ తెలిపారు. శుక్రవారం తెల్లవారు జామున పెద్ద అంబర్‌పేట వద్ద పోలీసులు గాలిలోకి కాల్పులు జరిపి పట్టుకున్న విషయం విదితమే. శనివారం స్థానిక జిల్లాపోలీసు కార్యాలయంలో ఆయన విలేకర్లకు వివరాలు వెల్లడించారు. మహారాష్ట్రకు చెందిన పార్థిగ్యాంగ్ రహదారిపై దోపిడీలకు పాల్పడుతున్నది. శనివారం నిందితులను అరెస్టు చేసి వారి వద్ద నుంచి ఒక స్క్రూ డ్రైవర్, రెండు కత్తెరలు, రూ .17 వేల నగదు, ఒక జత వెండి పట్టీలు, ఒక టార్చ్ లైట్ స్వాధీనం చేసుకున్నారు. నల్గొండ జిల్లా, హైదరాబాద్ నగర పరిధి సైబరాబాద్, రాచకొండ కమిషనరేట్ పరిధిలో రహదారిపై దోపిడీలకు పాల్పడుతున్నారు. కట్టంగూర్ పీఎస్ పరిధిలో డబ్బుల కోసం ఓ లారీ డ్రైవర్ ను హత్యచేశారు. తెలంగాణ వ్యాప్తంగా వీరిపై 32 కేసులు ఉన్నాయని తెలిపారు. వీరు ఎక్కడా విశ్రాంతి తీసుకోకుండా నిరంతరం దోపిడీలు చేస్తుంటారు. దొంగలించిన ఆభరణాలను మహారాష్ట్ర లో విక్రయిస్తుంటారు. ఈ ముఠాలో ఇద్దరు అరెస్టుగా ముగ్గురు పరారీలో ఉన్నారు. వారి కోసం గాలింపు చర్యలు చేపట్టారు. ఈ కేసులను చేధించుటలో ప్రతిభ కనిపించిన డీఎస్పీ కె.శివరాం రెడ్డి, నల్గొండ సిఐ నాగరాజు, నార్కట్ పల్లి, ఎస్సై సైదాబాబు, చిట్యాల సిబ్బంధి విష్ణువర్ధన గిరి, సిసిఎస్ నల్గొండ, మోహసీన్ పాషా, హెచ్ సి చిట్యాల, ఏఆర్పిసిలు పి.విక్రమ్ శంకర్, అర్ సాయిరామ్, ఎండి కలీమ్, ఎస్ సాయికుమార్ లను ఎస్పీ అభినందించారు.



ఉపాధ్యాయుల సేవలు మరువలేనివి

- మాజీ ఎంపీపీ బచుపల్లి శ్రీదేవి గంగాధర్ రావు

నవతెలంగాణ-నకిరేకల్

ఉపాధ్యాయులు చేసిన సేవలు మరువలేనివని మాజీ ఎంపీపీ బచుపల్లి శ్రీదేవి గంగాధర్ రావు పేర్కొన్నారు. శనివారం మండలంలోని మంగళపల్లి గ్రామంలో గ్రామ యువత ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులకు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉపాధ్యాయులు పాఠశాలను విద్య, సాంస్కృతిక, క్రీడా రంగాలలో విద్యార్థులను ఉన్నత స్థాయిలో తీర్చిదిద్దారని వారి సేవలు మరువలేనివన్నారు. త్రిపుల్ ఐటీ లో పాఠశాల విద్యార్థి తేజకు సీట్ రావడం ఊరికి ఎంతో గర్వకారణం అన్నారు. జాతీయ స్థాయిలో క్రీడల్లో మన ఊరు పేరును నిలబెట్టడం అభినందనీయమన్నారు. రాష్ట్రస్థాయి క్రీడల నిర్వహణకు దాతలతో పాటు మంగళపల్లి యువత సంఘటితంగా ఉండి ఆదర్శంగా సహకరించడం హర్షనీయమన్నారు. నూతన ఉపాధ్యాయులు కూడా విద్యార్థులకు ఆదర్శంగా నిలిచి వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు వీరారెడ్డి, కరీం, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

యాదయ్య సేవలు మరువలేనివి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి

నవతెలంగాణ - చండూరు



సీపీఐ(ఎం) నాయకులు యాదయ్య ప్రజలకు చేసిన సేవలు మరువలేనివని, ఆయన మృతి పార్టీకి తీరనిలోటని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి అన్నారు. శనివారం తెల్లవారుజామున గట్టుప్పల మండల పరిధిలోని తేరటు పల్లి గ్రామంలో బండ యాదయ్య అనారోగ్యంతో మృతి చెందారు. యాదయ్య భౌతికకాయాన్ని సుధాకర్‌రెడ్డి సందర్శించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీపీఐ(ఎం)లో చురుకైన పాత్ర పోషిస్తూ, పేద ప్రజల కోసం ఎనలేని సేవలు చేశారని కొనియాడారు. రైతు కూలి పోరాటంలో ప్రజల కోసంముందుండి పోరాటం చేశారన్నారు. యాదయ్య పార్టీ గ్రామ శాఖ సభ్యునిగా, రైతు కూలీ సంఘం నాయకునిగా ఆయన పని చేశారని, ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండశ్రీశైలం , ప్రజానాట్యమండలి రాష్ట్ర కార్యదర్శి కట్టా నరసింహ, జిల్లా అధ్యక్షులు నాంపల్లి చంద్రమౌళి, మర్రిగూడ మండల కార్యదర్శి ఏర్పుల యాదయ్య, చండూరు మండల సహాయ కార్యదర్శి జెర్రిపోతుల ధనంజయ గౌడ్, కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులుబొట్టు శివకుమార్, తేరటుపల్లి మాజీ సర్పంచ్ వీరమల్ల శ్రీశైలం, బిఆర్ఎస్ నాయకులు మల్లే శ్రీశైలం, పగిళ్ల బిక్షం, ఆ పార్టీ నాయకులు కర్నాటి వెంకటేశం, అచ్చిన శ్రీనివాస్, వల్లూరి శ్రీశైలం, బండారి కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

సాంకేతిక లోపంతో నిలిచిన ఫలాక్ నామ ఎక్స్‌ప్రెస్

నవతెలంగాణ-మిర్యాలగూడ



నల్గొండ జిల్లా మిర్యాలగూడ పట్టణం లోని రైల్వే స్టేషన్ లో సాంకేతిక లోపంతో రైలు నిలిచిపోయి ప్రయాణికులు ఇబ్బందులు పడ్డారు. రైల్వే పోలీసులు తెలిపిన వివరాల హౌరా నుంచి సికింద్రాబాద్ వేళ్తున్న ఫలక్ నామ ఎక్స్‌ప్రెస్ మిర్యాలగూడ స్టేషన్ లో రాగనే లగేజి బోగిలో సాంకేతిక లోపం ఏర్పాడి రైలును నిలిపివేశారు. సుమారు రెండు గంటలకు పైగా రైలును నిలిపివేసి సమస్యను గుర్తించి మరమ్మతులు చేశారు. అనంతరం రైలు బయలుదేరి సికింద్రాబాద్ వెళ్లింది. రైలు నిలిచిపోవడంతో ప్రయాణీకులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.

రైతు బంధు వెంటనే జమచేయాలి

- మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్

నవతెలంగాణ-దేవరకొండ



వానాకాలం రైతుబంధు తక్షణమే రైతుల ఖాతాలలో జమ చేయాలని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్రకుమార్ డిమాండ్ చేశారు. శనివారం పట్టణకేంద్రంలో ఆయన మాట్లాడుతూ రైతులకు పంట పెట్టుబడి సహాయం గురించి కాంగ్రెస్ నోరు మెదపడం లేదన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో వాన చినుకు పడితే రైతు బంధు పైసలు బ్యాంకు ఖాతాల లో జమ చేశామన్నారు. షరతులు లేకుండా ఎకరాకు రూ. 7500 ఇవ్వాలి అని డిమాండ్ చేశారు.ఇది ప్రజా పాలన కాదు, ప్రజా వ్యతిరేక పాలన, నిర్బందాలు, అరెస్ట్ లతో అరాచక పాలన చేస్తుందన్నారు. విద్యుత్తు ఉత్పత్తి పెరిగిన, 24 గంటల కరంట్ అందించలేని చేతకాని కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు.రైతుబంధు, బోనస్, అధికంగా ఇస్తామని రైతులను సీఎం రేవంత్ రెడ్డి నట్టేట ముంచారన్నారు.

ఆర్‌సీఓను సస్పెండ్ చేయాలని వినతి

నవతెలంగాణ-మిర్యాలగూడ



సాంఘిక సంక్షేమ గురుకులాల ఆర్‌సీఓను తక్షణమే సస్పెండ్ చేయాలని ఎస్సీ, ఎస్టీ ,బీసీ ,మైనార్టీ సంఘాల ఆధ్వర్యంలో శనివారం అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయా సంఘాల నాయకులు మాట్లాడుతూ సూర్యాపేట జిల్లాలోని బాలెంల సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల కళాశాలలో విద్యార్థులను ప్రిన్సిపాల్ మానసికంగా అనేక రకాలుగా ఇబ్బందులు పెడుతున్నారని ఆరోపించారు. విద్యార్థులు తమ గోడును ఆర్ సి ఓ దృష్టికి తీసుకు వెళ్లినప్పటికిని సమస్యను పరిష్కరించకుండా నిర్లక్ష్యం వహించినందుకు ఆమెను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పగిడి జీడయ్య యాదవ్, మాల మహానాడు విద్యార్థి విభాగం జాతీయ ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి సురేష్, ఎంఐఎం నల్గొండ జిల్లా కార్యదర్శి సయ్యద్ ఫరూక్, వీహెచ్పీఎస్ రాష్ట్ర నాయకులు పాల్వాయి సుధాకర్, గిరిజన నాయకులు రవి నాయక్, ప్రవీణ్, రాజు పాల్గొన్నారు.

నేడు యూటీఎఫ్ జిల్లా కమిటీ సమావేశం

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

నేడు టీఎస్ యుటిఎఫ్ జిల్లా కమిటీ సమావేశాన్ని టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కే.జంగయ్య అధ్యక్షతన నిర్వహిస్తున్నట్లు ఆ సంఘం నల్లగొండ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు యడ్ల సైదులు, పెరుమాళ్ళ వెంకటేశంలు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరవుతున్నట్లు పేర్కొన్నారు. ఈ సమావేశానికి జిల్లా కమిటీ సభ్యులు, మండల ప్రిన్సిపల్ ఆఫీసు బేరర్స్, సీనియర్ నాయకులు సకాలంలో హాజరు కావాలని కోరారు.

త్రిపుల్ ఐటీలో సీటు సాధించిన సన్ షైన్ విద్యార్థులు

నవతెలంగాణ - చండూరు



రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన త్రిపుల్ ఐటీ ఫలితాల్లో సన్ షైన్ పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులు టి .రమ్య శ్రీ, జి.సారికలు బాసర త్రిపుల్‌ఐటీలో సీటు సాధించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ కోడి వెంకన్న విద్యార్థులను ఘనంగా సన్మానించారు. పాఠశాలకు, తల్లిదండ్రులకు ఇంకా మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ఆకాక్షించారు. పాఠశాల పూర్వ విద్యార్థులు కూడ ఉన్నత హోదాల్లో ఉన్నారని ,వారిని స్ఫూర్తిగా తీసుకొని చదువులో రాణించాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ కోడి సుష్మ, ప్రిన్సిపాల్ రవికాంత్, లతీఫ్ పాషా, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ప్రింట్ మీడియా నూతన కమిటీకి సన్మానం

నవతెలంగాణ-దేవరకొండ



దేవరకొండ పట్టణం ఐబి కేంద్రంలో బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శనివారం నూతనంగా ఎన్నికైన ప్రెస్ క్లబ్ కార్యవర్గాన్ని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం నాయకులు మాట్లాడుతూ జర్నలిజం అనేది ప్రజల సమస్యలను దృష్టిలో ఉంచుకొని మంచి చెడును ఆలోచించి ప్రజల్లో ఉన్నటువంటి వ్యత్యాసాలను, ఆలోచనలను సమీకరించి వ్యవస్థ అన్నారు.. ప్రెస్ క్లబ్ గౌరవాధ్యక్షులు గాదె గిరిధర్ రావు, అధ్యక్షులు వైఎస్ కరుణాకర్,ప్రధాన కార్యదర్శి పసుపులేటి శివప్రసాద్, కోశాధికారి అవిరినేని శ్రీపతిరావు, ఉపాధ్యక్షులు జూలూరు వెంకటయ్య గౌడ్, ముదిగొండరామదాస్, సింగం నారాయణ, సహాయ కార్యదర్శిగా దర్శనం విష్ణు,ప్రచార కార్యదర్శి ముసిని అంజన్ కుమార్, కార్య వర్గ సభ్యులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి, సామాజికవేత్త, డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్, బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి చోల్లేటి భాస్కరాచారి, ముదిరాజ్ సంఘం పట్టణ అధ్యక్షులు రాసమల్ల నాగయ్య ముదిరాజ్, కూరెళ్ళ కృష్ణమాచారి, వనం శ్రీనివాసులు, గౌరోజు బ్రహ్మచారి,కూరెళ్ళ రామకృష్ణ, పగిడిమర్రి శ్రీనివాసులు, తిరందాసు జగదీశ్వర్,వెంకట్ నారాయణ,కృష్ణ పాల్గొన్నారు.

బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 38వ వర్ధంతిని శనివారం కాంగ్రెస్ ఆధ్వర్యంలో పట్టణంలోని ఎన్జీ కళాశాల ఎదురుగా ఉన్న జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్మల మోహన్ రెడ్డి మాట్లాడుతూ బడుగు,బలహీన వర్గాల సంక్షేమం కోసం జగ్జీవన్ రామ్ ఎంతో కృషి చేశాడని అన్నారు.ఈ కార్యక్రమంలో నల్లగొండ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాసరెడ్డి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, డిసిసిబి డైరెక్టర్ పాశం సంపత్ రెడ్డి, నల్లగొండ,తిప్పర్తి మాజీ జెడ్పిటిసిలు వంగూరి లక్ష్మయ్య, పాశం రామ్ రెడ్డి, నల్లగొండ మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్, కాంగ్రెస్ నాయకులు జూలకంటి సైదిరెడ్డి, గోలి రవి, నంద్యాల వీర బ్రహ్మానంద రెడ్డి, పోలే జయకుమార్, బోగరి రాంబాబు, గురిజ వెంకన్న, వెంకట్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

పెద్దవూర :బాబుజగ్జీవన్ రామ్ 49వ వర్ధంతి వేడుకలను నల్లగొండ జిల్లా పెద్దవూర మండల కేంద్రంలో జాతీయ నాయకుల విగ్రహాల కమిటీ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం కమిటీ నాయకులు మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రావు కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వంలో ఉప ప్రధానిగా ఎన్నో మంత్రి శాఖలు చేసుకుంటూ బడుగు బలహీన వర్గాల కొరకు రిజర్వేషన్ల అమలు పరచారని అన్నారు.

చిట్యాలటౌన్ :బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి సందర్భంగా పట్టణంలోని ఆయన విగ్రహానికి మున్సిపల్ చైర్మెన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పోకల దేవదాసు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు బెల్లి సత్తయ్య, కోనేటి కృష్ణ ,మాజీ ఎంపీటీసీ ఎద్దులపూరి కృష్ణ, ఏళ్ల చంద్రశేఖర్, ఎండి షఉకూర్, రేముడాల మధు, బోడ శ్రీనివాస్, ఇమ్మడి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



నకిరేకల్ : మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ 38 వర్ధంతిని పురస్కరించుకొని శనివారం నకిరేకల్ పట్టణంలో ఆయన విగ్రహానికి వివిధ పార్టీలు, సంఘాల ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం సతీమణి వేముల పుష్ప, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు దైద రవీందర్, పిఆర్‌పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు నూనె వెంకటస్వామి వేరువేరుగా పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమాలలో అంబేద్కర్ జగ్జీవన్ రామ్ ఉత్సవ కమిటీ చైర్మన్ మాచర్ల సైదులు మాదిగ, నాయకులు పూజర్ల శంబయ్య, పన్నాల రాఘవరెడ్డి ,లింగాల వెంకన్న ,చౌగోని శీను ,గడ్డం స్వామి, బానోత్ వెంకన్న, నకిరే కంటి అంజయ్య, గోసుకొండ రమేష్, గోసంగి ధనశేఖర్, గుణగంటి రాజు, బొప్పనియాదగిరి మరియు మహిళా నాయకులు పన్నాల రంగమ్మ వలిశెట్టి స్వప్న, పద్మ, చిట్యాల నిర్మల, జానకి, పద్మ పాల్గొన్నారు.



నల్లగొండ డెస్క్ : నాగార్జునసాగర్ నందికొండ మున్సిపాలిటీ హిల్ కాలనీలోని నాగార్జునసాగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బాబు జగ్జీవన్ రావు వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించిన నాగార్జునసాగర్ శాసనసభ్యులు కుందూరు జయవీర్‌రెడ్డి, ఈ సందర్భంగా జయవీర్ రెడ్డి మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రావ్ భారతదేశ తొలి దళిత ఉప ప్రధాని గా సమ సమాజ స్థాపనకు కృషి చేసిన కృషివలుడని దళిత బహుజనుల సంక్షేమం కోసం అవిశ్రాంత కృషి చేశారని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో నందికొండ మున్సిపల్ చైర్ పర్సన్ అన్నపూర్ణ, కౌన్సిలర్ తిరుమల కొండ మోహన్ రావు ఈర్ల రామకృష్ణ ఎస్సీ నాయకులు ఆదాసు విక్రం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపల్లి శేఖర్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు వైన్స్ ప్రసాద్ ,గడ్డంపల్లి వినయ్ రెడ్డి, రవికుమార్, యువజన కాంగ్రెస్ నాయకులు పగడాల నాగరాజు, ఉంగరాల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో సహకార సంఘాల బలోపేతం కోసం కృషి

- సంఘ కార్యదర్శి జే. శ్యాంసుందర్‌రెడ్డి



నవతెలంగాణ-సూర్యాపేట

జిల్లాలో సహకార సంఘాల బలోపేతం కోసం కృషి చేస్తామని సంఘ కార్యదర్శి జే. శ్యాంసుందర్‌రెడ్డి అన్నారు.102వ అంతర్జాతీయ సహకార దినోత్సవం సందర్భంగా శనివారం స్థానిక ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో సహకార జెండాను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు.జిల్లాలో రైతులకు వ్యవసాయంపై అన్ని రకాలుగా సహకారాలు అందిస్తామని చెప్పారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం రైతుల కోసం చేపడుతున్న కార్యక్రమాలను రైతులు సద్వినియోగం చేసుకుని అభివృద్ధి లోకి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సహకార అసిస్టెంట్ రిజిస్టర్ డి నాగేశ్వరరావు,సీనియర్ అసిస్టెంట్ షేక్ బడే సాబ్,ఆనంద్, సంఘ సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

పరిశుభ్రతను పాటించాలి



నవతెలంగాణ-మునగాల

ప్రతి ఒక్కరూ పరిశుభ్రత పాటించి ఆరోగ్యంగా వుండాలని డాక్టర్ వైష్ణవి అన్నారు.శనివారం తాడువారి గ్రామంలో పల్లె దవాఖాన ఆధ్వర్యంలో పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ సందర్భం ఆమె మాట్లాడుతూ ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా వుంటే ప్రతి ఒక్కరూ సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు.వైద్య సిబ్బంది మురికి నీటినిలువల్లో దోమల లార్వా నివారణకు టెమీపాస్ ద్రావణాన్ని చల్లారు.ఈ కార్యక్రమంలో సంగెపు సుచరిత,ఆశా కార్యకర్తలు మయూరి, కళమ్మ, షాఫీర్నిశభేగం, హుస్సేనమ్మ పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

- మాజీ ఎమ్మెల్యే రాంరెడ్డి దామోదర్ రెడ్డి



నవతెలంగాణ-చివ్వెంల

ప్రజా సంక్షేమమమే ప్రభుత్వం లక్ష్యమని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి, మాజీ ఎమ్మెల్యే రాంరెడ్డి దామోదర్ రెడ్డి అన్నారు. మండల పరిధిలోని చందుపట్ల గ్రామంలో వివిధ పార్టీల నుంచి కాంగ్రెస్ లో చేరుతున్న సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశానికి హాజరై ఆయన మాట్లాడారు. ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీ ప్రకారం ఆరు గ్యారెంటీలను ప్రభుత్వం అమలు చేస్తూ వస్తుందని, ఇది చూసి ఓర్వలేని ప్రతిపక్షాలు లేనిపోని కుంటి సాకులు చెప్పడం విడ్డూరంగా ఉందని చెప్పారు. బీఆర్ఎస్, బీజేపీ పార్టీల నాయకులు ప్రభుత్వ సంక్షేమ పథకాలను చూసి ఓర్వలేకనే బూటకపు ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. ఈ సందర్భంగా దామోదర్ రెడ్డి పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు అమలు చేస్తున్న పథకాలకు అకర్షితులై పార్టీలో చేరామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పీసీసీ మెంబర్ వేణారెడ్డి, మండల అధ్యక్షులు ధరావత్ వీరన్న నాయక్, గాయం చంద్రశేఖర్ రెడ్డి, వాసుదేవ రావు, ఏడుకొండలు, శివరాత్రి కృష్ణ, అనంతుల సైదులు, లింగాల సంతు, హరికృష్ణ, యల్లయ్య, వెంకన్న, గుద్దేటి వెంకన్న, రమేష్ రావు, తదితరులు పాల్గొన్నారు.

భూ సేకరణ పనులు వేగవంతం చేయాలి

- ముక్త్యాల బ్రాంచ్ కెనాల్ లిఫ్ట్ స్కీమ్ పై వివరణ ఇవ్వాలి
- జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్



నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

ముక్త్యాల బ్రాంచ్ కెనాల్ లిఫ్ట్ స్కీమ్ భూసేకరణ పనులు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ నీటి పారుదల అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ లోని తన చాంబర్ లో నీటి పారుదల శాఖ అధికారులతో నీటి నిల్వలు, లభ్యత, భూసేకరణ పనులపై సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 68 ఎకరాలలో వెల్లటూరు చింతలపాలెం మండలంలో ముక్త్యాల బ్రాంచ్ కెనాల్ లిఫ్ట్ స్కీం భూసేకరణ పనులు వేగవంతం చేయాలని సూచి ంచారు. అదేవిదంగా హూజూ ర్నగర్ ఎస్ ఎస్ పి క్యాంపులు సంబం దించి హద్దులు నిర్ణయంపై కోర్టు ఆదేశాల ప్రకారం స్థానిక ఆర్.డి.ఓ, ఈ. ఈ అలాగే తహసీల్దార్ వివరాలు సేకరించాలని సూచించారు. ఈ సమావేశంలో నీటిపారుదల చీఫ్ ఇంజనీర్ ఓ.వి రమేష్ బాబు, ఎస్.సి స్వర్గం నర్సింహ రావు, ఈ ఈ లు శ్రీనివాస్, సత్యనారాయణ పాల్గొన్నారు.

ప్రజా పాలన కాదు.. ప్రజా వ్యతిరేక పాలన



- మాజీ శాసనసభ సభ్యులు గాదరి కిషోర్ కుమార్

నవతెలంగాణ-నూతనకల్

రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ చేస్తున్న పరిపాలన ప్రజాపాలన కాదని ,ఇది ప్రజా వ్యతిరేక పాలనని తుంగతుర్తి మాజీ శాసనసభ సభ్యులు గాదరి కిషోర్ కుమార్ విమర్శించారు.శనివారం మండల కేంద్రంలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి నిర్బంధాలు, అరెస్ట్ లతో అరాచక పాలన చేస్తుండన్నారు. విద్యుత్ ఉత్పత్తి పెరిగిన 24 గంటల కరంట్ అందించలేక పోవడం ప్రభుత్వ చేతగానితనానికి నిదర్శమన్నారు. ప్రస్తుత కరువు నేపథ్యంలో కాళేశ్వరం ద్వారా నీళ్లు అందించే అవకాశం ఉన్న కూడా పట్టించుకోవడం లేదని పేర్కొన్నారు. రైతు భరోసా ఎకరానికి రూ.15 వేలు, వరి పంటకు బోనస్ జాడలేదని విమర్శించారు. ఇప్పటికీ రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి 17 సార్లు ఢిల్లీకి పోయి వచ్చిండు ఢిల్లీకి గులాంగిరి చేస్తుండు ఢిల్లీకి పోయి కప్పం కడుతుండు తెలంగాణ సొమ్మును ఢిల్లీకి దోచిపేడుతుండు అని విమర్శించారు. నియోజకవర్గంలో తాను ప్రారంభించిన పనులే తప్ప ఒక్కటంటే ఒక్కటి కొత్త పని కానీ, కొత్త నిధులు కానీ ప్రారంభించలేదని అన్నారు. మళ్లీ నియోజకవర్గ అభివృద్ధి కుంటూ పడే అవకాశాలు ఉన్నాయన్నారు ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మున్న మల్లయ్య సర్పంచుల ఫోరం మండల మాజీ అధ్యక్షులు చూడి లింగారెడ్డినాయకులు బత్తుల సాయిల్ గౌడ్ బత్తుల విద్యాసాగర్, మాజీ జెడ్పిటిసి నర్సింగ్ నాయక్ సురేందర్ నాయక్ మహేశ్వరం మల్లికార్జున్, బయ్య సంపత్ ఉప్పుల వీరు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిదీ



నవతెలంగాణ-హుజూర్‌నగర్‌రూరల్

ప్రతి ఒక్కరూ పర్యావరణాన్ని కాపాడాల్సిన బాధ్యత ఉందని మాజీ ఎంపీపీ గూడెపు శ్రీనివాస్ అన్నారు. మండల పరిధిలోని బూరుగడ్డ గ్రామంలో ఉన్న ప్రతి ఇంటికి ఆరు మొక్కలు చొప్పున మాజీ ఎంపీపీ గూడెపు శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి గిరిజకుమారి చేతులమీదుగా శనివారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ శీలం ఆదెమ్మ, మాజీ వార్డుమెంబర్లు, కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు యరగాని బిక్షం, గడ్డం నాగయ్య హుజూర్‌నగర్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ యరగాని నరసింహారావు, మండల బీసీ సెల్ అధ్యక్షులు యరగాని గురవయ్య, గ్రామశాఖ యూత్ అధ్యక్షులు యరగాని సైదులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు యరగాని నాగరాజు, సోమగాని మట్టపల్లి, పంచాయతీ కార్యదర్శి మంత్రిప్రగడ గిరిజకుమారి, ఫీల్డ్ అసిస్టెంట్ నాగలక్ష్మీ, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

బీసీ గురుకులాల్లో సీట్లు పెంచాలని వినతి



నవతెలంగాణ-తిరుమలగిరి

బీసీ గురుకులాల్లో సీట్లు పెంచాలని కోరుతూ మహాత్మా జ్యోతిభా పూలే గురుకులాల ఉమ్మడి నల్లగొండ జిల్లా సమన్వయ అధికారి కార్యాలయంలో బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేసామని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు తన్నీరు రాంప్రభు తెలిపారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ... బీసీ గురుకులాలలో చదువుకొనుటకు చాలామంది విద్యార్థులు దరఖాస్తు పెట్టుకోవడం కానీ కొంతమంది విద్యార్థులకు మాత్రమే గురుకులాలలో సీట్లు లభించడం జరుగుతుందని, కొంతమందికి సీట్లు రాకపోవడంతో విద్యార్థులు నిరాశ నిస్పృహలకు గురి కావడం జరుగుతుందని అన్నారు. కాబట్టి ప్రతి ఒక్క విద్యార్థికి చదువు అందే విధంగా గురుకుల సీట్లను పెంచాలని అదేవిధంగా గురుకులాలలో విద్యార్థుల యొక్క సంఖ్యను బట్టి సిబ్బందిని నియమించాలని, పెరిగిన ధరలకనుగుణంగా మేస్ చార్జీలు పెంచి విద్యార్థులకు సరిపడా ఆహారాన్ని అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా నాయకులు వంగరి బ్రహ్మం, లింగయ్య, రింకు తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు ఇబ్బంది కలగకుండా తాగునీరు అందించాలి

- కలెక్టర్ తేజర్ నంద్‌లాల్ పవార్



నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తాగునీరు అందించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. శనివారం కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ నందు మిషన్ భగీరథ ఇంట్రా, గ్రిడ్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలవకుండా త్రాగునీటి సరఫరా ఉండాలని ఇంటెక్ వెల్ సామర్థ్యం, నీటి సరఫరా గురించి కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. మండలాల వారిగా పైపులైన్లు వాటి సామర్థ్యం రిపేర్లకు తీసుకుంటున్న చర్యలు గురించి అడిగి తెలుసుకున్నారు. కృష్ణ నది నుండి కృష్ణాపూర్, మట్టపల్లి, బుగ్గమాదారం, ఇంటెక్ వెల్స్ పాలేరు నుండి అన్నారుగూడెం, నాయకుని గూడెం ఇంటెక్ వెల్స్ వాటి మెయింటెనెన్స్ గురించి అధికారులు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా మిషన్ భగీరథ ఎస్సి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రాగల 25 రోజుల వరకు త్రాగునీటికి ఎలాంటి ఇబ్బంది ఉండదని కలెక్టర్కు తెలిపారు. అనంతరం ఇంట్రా వర్క్స్ లలో బిల్స్, పేమెంట్ విషయం ఎస్సీ వెంకటేశ్వర్లు కలెక్టర్ పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ ఎస్సీ వెంకటేశ్వర్లు, ఇంట్రా ఈఈ శ్రీనివాస్,గ్రిడ్ అరుణాకర్ రెడ్డి అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

రావూరి నర్సింహారావు ఆశయాలు సాధిస్తాం



నవతెలంగాణ-హుజూర్‌నగర్‌రూరల్

కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న సీనియర్ నాయకులు రావూరి నర్సింహారావు (80) శుక్రవారం కన్నుమూశారు.ఈసందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యుడు దుగ్గి బ్రహ్మం, మండల కార్యదర్శి పోసనబోయిన హుస్సేన్ శనివారం ఆయన అంత్యక్రియలో పాల్గొని మాట్లాడారు.సమాజంలో ఆలోచన రెక్కితించడంలో ఆయన కృషి ఎనలేనిదని తెలిపారు. యువతను సమీకరించడంలో రావూరి పాత్ర వెలకట్టలేదన్నారు. గ్రామంలో ఎన్ని అడ్డంకులు వచ్చినా యువతను సన్మార్గంలో పయనించేలా చేశారన్నారు.ఈకార్యక్రమంలో నవతెలంగాణ ఉమ్మడి నల్గొండజిల్లా మేనేజర్ మట్టయ్య, సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు రాంబాబు, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు శీలం శ్రీను, శాఖ కార్యదర్శి వెల్లంశెట్టి వీరస్వామి, తంగేళ్ల వెంకట చంద్ర, పిన్నపురెడ్డి వెంకటరెడ్డి, మాటూరి నర్సింహాచారి,తంగేళ్ల గోపరాజు, పారేపల్లి శ్రీనివాస్, కట్టా శ్రీనివాస్, సేటు మండల కన్వీనర్ బండి గోపి, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

మామిడాల గ్రామాన్ని సందర్శించిన ఎంపీడీవో



నవతెలంగాణ-తిరుమలగిరి

మండలంలోని మామిడాల గ్రామాన్ని శనివారం తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ ఆదేశానుసారం తిరుమలగిరి ఎంపీడీవో లాజర్ సందర్శించి గ్రామ సమస్యలను ప్రజల నుండి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గ్రామంలో మురుగునీటి కాలువలను మరమ్మత్తులు చేయించడంతోపాటు కాలువల ద్వారా పంట పొలాలకు నీళ్లు వెళ్లకుండా త్వరలోనే సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు. ఏవైనా గ్రామ సమస్యలు ఉంటే ప్రజలు తమకు ఫిర్యాదు చేయాలని కోరారు. ఆయన వెంట గ్రామ కార్యదర్శి మధు, ఫీల్డ్ అసిస్టెంట్ తోపాటు గ్రామపంచాయతీ సిబ్బంది ఉన్నారు.

గరిడేపల్లి పోలీస్‌స్టేషన్ నుండి నిందితుడు పరారు

నవతెలంగాణ-గరిడేపల్లి

గరిడేపల్లి పోలీసే స్టేషన్ నుంచి శనివారం ఒక నిందితుడు పరారయ్యాడు.మండలంలో ఇటివల పంట పొవద్ద విద్యుత్ మోటార్ల దొంగతనాలు అధికమయ్యాయి. దీంతో పోలీసులు గస్తీ ముమ్మరం చేశారు.విశ్వసనీయ సమాచారం మేరకు మండలంలోని కొత్తగూడెం గ్రామానికి చెందిన ఇద్దరు నిందితులను స్టేషన్‌కు పట్టుకొచ్చారు. ఇంకా విచారణ చేయకముందే వారిలో ఒకరు మూత్రానికి వెళ్తునట్టు చెప్పి పరారయ్యాడు.అతని కోసం పోలీసులు ముమ్మరంగా గాలిస్తున్నట్టు సమాచారం.

10న హుజూర్‌నగర్ పీఏసీఎస్ చైర్మెన్ ఎన్నిక

నవతెలంగాణ-హుజూర్‌నగర్

హుజూర్‌నగర్ పీఏసీఎస్ చైర్మెన్ ఎరగాని శ్రీనివాస్‌పై గతంలో మే 29వ తేదీన ప్రవేశపెట్టిన అవిశ్వాసం నెగినందున ఆయన్ను తొలగిం చామని ఈనెల 10వ తేదీన నూతన పీఏసీఎస్ చైర్మెన్ ఎన్నిక కోసం సమావేశం నిర్వహిస్తున్నట్లు జిల్లా సహకార అధికారి ఎస్ పద్మ సంఘం సభ్యులకు తెలియజేశారు. నూతన చైర్మెన్ ఎన్నిక కోసం ఈ నెల 10వ తేదీన సహకారసంఘంలో సమావేశం 10:30 గంటలకు సమావేశం నిర్వహించి 11 గంటలకు నామినేషన్ స్వీకరిస్తామని మధ్యాహ్నం ఒంటి గంట వరకు ఎన్నిక కార్యక్రమం పూర్తవుతుందన్నారు. సభ్యులందరూ సకాలంలో హాజరుకావాలని పేర్కొన్నారు.

సహకార సంఘాలు గ్రామీణ ప్రాంతాలకు పట్టుగొమ్మలు



నవతెలంగాణ-చిలుకూరు

సహకారసంఘాలు గ్రామీణ ప్రాంతాలకు పట్టుగొమ్మలని చిలుకూరు సహకార సంఘం చైర్మెన్ అలస కాని జనార్దన్, బేతవోలు సహకార సంఘం చైర్మెన్ బజ్జూరి రవీందర్‌రెడ్డి, పాలేఅన్నారం సహకార సంఘం చైర్మెన్ కొండ సైదయ్య అన్నారు. శనివారం ఆయా గ్రామాలలోని 102వ అంతర్జాతీయ సహకారసంఘాల వారోత్సవాల సందర్భంగా జాతీయ జెండాలను ఎగురవేసి వారు మాట్లాడారు. సహకారసంఘాల ద్వారా గ్రామీణప్రాంతాలలో ఉండే రైతులకు మెరుగైన భవిష్యత్ అందు తుందన్నారు. సహకారసంఘాలలో రైతులకు తక్కువ వడ్డీలకురుణాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. చిన్నమధ్య తరహా రైతులకు సహకారసంఘాలు చేదోడువాదోడుగా ఉంటున్నాయన్నారు.ఈ కార్యక్రమంలో ఆయా సహకారసంఘాల సీఈఓలు చిలివేరులక్ష్మీనారాయణ ఎస్‌డీ.భాషా, సాకి వెంకటేశ్వర్లు, ఆయా కార్యాలయాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మానవ మనుగడకు చెట్లే మూలాధారం



నవతెలంగాణ-హుజూర్‌నగర్

మానవ మనుగడకు ప్రగతికి చెట్లే మూలాధారమని, ప్రతి పౌరుడు చెట్లకు ప్రాధాన్యత ఇచ్చి పెంచి పోషించి వాటిని రక్షించాలని మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరెడ్డి అన్నారు.శనివారం స్థానిక డిగ్రీ కళాశాలలో ఎన్‌ఎస్‌ఎస్ విభాగం ఒకటి,రెండు ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ ఆదేశానుసారం నిర్వహించిన ఏక్ పేడ్ మానే నామ్ అ బియోనస్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆయన హాజరై మొక్కలు నాటారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతివారు తమ తల్లులు కుటుంబ సభ్యుల పేరు మీదుగా మొక్కలు నాటి తమ పిల్లలను ఏ విధంగా పెంచుతున్నారు.. ఆ విధంగా నాటిన మొక్కలు పెరిగి పెద్దయ్య వరకు వాటిని రక్షించారన్నారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ బీమార్జున్‌రెడ్డి మాట్లాడుతూ మొక్కలు మానవ ఆరోగ్యాన్ని సంపూర్ణ ఆయుష్‌ను పెంచడమే కాకుండా ప్రకృతి సమతుల్యాన్ని కాపాడుతాయన్నారు.ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ అశోక్, ప్రోగ్రాం అధికారులు శ్రీనివాసరావు, డాక్టర్ నగేశ్, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్లేట్లు ,పెన్నులు పంపిణీ



నవతెలంగాణ-నూతనకల్

ప్రభుత్వ పాఠశాలలో విజ్ఞాన్నభ్యసించే పేద విద్యార్థులకు భోజన ప్లేట్లు నోట్ పుస్తకాలను పంపిణీ చేయడం అభినం దనీ యమని పాఠశాల ప్రధానో పాధ్యాయులు భక్తుల ఉపేందర్ అన్నారు. శనివారం మండల పరిధిలోని శిల్పకుంట్ల అర్చన కాలనీ ప్రాథమిక పాఠశాలలో ఎస్ఎఫ్ఐ నాయకులు బత్తుల తిరుమలేష్ తండ్రి భక్తుల బిక్షం జ్ఞాపకార్థం విద్యార్థులకు అందించే ప్లేట్ల ప్లేట్స్ నోట్ బుక్స్ పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు, అనంతరం ఆయన మాట్లాడుతూ దాతల సహకారంతో పాఠశాలను చేయవచ్చు అని అన్నారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రమేష్ రెడ్డి అంగన్వాడీ టీచర్ బత్తుల రేణుక. ఆయా వెంకటమల్లమ్మ. విద్యా కమిటీ చైర్మన్ ఇరుగు శ్రీను బత్తుల సందీప్ పాల్గొన్నారు.

ఘనంగా సీతారాముల మాస కళ్యాణం



నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

సూర్యాపేట జిల్లా కేంద్రంలోని బొడ్రాయిబజార్‌లో గల వేదాంత భజన మందిరం నందు శ్రీ సీతారామచంద్ర స్వామి వారి పుట్టిన నక్షత్రం పునర్వసు సందర్భంగా శనవారం ప్రత్యేక అభిషేకాలు, మాస కల్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. మందిర ప్రధానార్చకులు ధరూరి సింగరాచార్యులు, దరూరి రాఘవాచార్యులు ఆధ్వర్యంలో శ్రీ సీతారామ చంద్ర స్వామి వారి ఉత్సవమూర్తులకు పంచామృత అభిషేకాలు నిర్వహించారు. ప్రత్యేకంగా అలంకరించిన సింహాసనంపై పునర్వసు మాస కల్యాణ మహోత్సవాన్ని కన్నుల పండుగగా శాస్త్రోతముగా కళ్యాణ తంతును నిర్వహించారు. ఈ కళ్యాణ మహెూత్సవములో పెద్ద ఎత్తున దంపతులు, భక్తులు పాల్గొని వేడుకలను తిలకించారు. అమ్మ వారికి స్వామి వార్లకు తలంబ్రాలు పోశారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు తదియ ఆరాధన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భజన మందిరం కార్యదర్శి నకిరకంటి రాజశేఖర్ కోశాధికారి సోమ అశోక్, కమిటీ సభ్యులు సోమ సుమన్, సోమధనుంజయ్, సోమ రవి, ఓరుగంటి శేఖర్, కొత్త వెంకన్న, నాగేశ్వరరావు, శీల శంకర్, కొత్తూరు రాజు, కొత్తూరు స్వాతి, మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

శ్రీశ్రీ కళావేదిక రాష్ట్ర కార్యదర్శిగా పోతుగంటి వీరాచారి

నవతెలంగాణ-సూర్యాపేట

శ్రీ శ్రీ కళా వేదిక తెలంగాణ రాష్ట్ర కార్యదర్శిగా పట్టణానికి చెందిన కవి,రచయిత, సామాజిక కార్యకర్త డా.పోతుగంటి వీరాచారి నియమితులయ్యారు. ఈ మేరకు హైదరాబాద్‌లో అంతర్జాతీయ చైర్మన్,బోయ భీమన్న అవార్డు గ్రహీత డాక్టర్ కత్తిమండ ప్రతాప్ నియామక పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా వీరచారి మాట్లాడుతూ శ్రీ శ్రీ కళా వేదిక తెలంగాణ రాష్ట్ర కార్యదర్శిగా నియమించిన అంతర్జాతీయ చైర్మన్ ప్రతాప్ , అంతర్జాతీయ కన్వీనర్ సమన్వయకర్త కొల్లి రమావతి, జాతీయ అధ్యక్షురాలు జి.ఈశ్వరీ భూషణం, చిట్టే లలిత , డాక్టర్ పార్థసారథి, విజయ బాబు, భాగ్యలక్ష్మీ లకు కృతజ్ఞతలు తెలియజేశారు. అదేవిధంగా 136 వ శతాధికా కవి సమ్మేళనానికి ప్రత్యక్షంగా పరోక్షంగా సహకరించిన పెద్దలతో పాటు నూక సంపత్ , జిల్లా కార్యవర్గానికి, శ్రీశ్రీ కళావేదిక కుటుంబ సభ్యులందరికీ ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్ర కార్యదర్శిగా తన వంతు బాధ్యత నిర్వహిస్తానని పేర్కొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి

నవతెలంగాణ-మునగాల

మండల పరిధిలోని మాధవరం సమీపంలో 65 జాతీయ రహదారిపై శుక్రవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు మృతి చెందారు.ఏఎస్ఐ శ్రీనివాస్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. బాపట్ల జిల్లా నిజాంపట్నం మండ లం పల్లపట్ల గ్రామానికి చెందిన వెంకట శివ శేషుబాబు,అతని కుమారుడు వెంకటకృష్ణ, అతని అన్న కుమారుడు పవన్‌కుమార్ హైదరాబాదు నుండి వారి స్వగ్రామానికి స్కూటీపై వెళ్తున్నారు.ఆ క్రమంలోనే ముందుగా వెళ్ళుతున్న గుర్తు తెలియని వాహనాన్ని స్కూటీ బలంగా ఢీకొట్టింది.ఈ ప్రమాదంలో పవన్ కుమార్ అక్కడికక్కడే మృతి చెందగా,వెంట కృష్ణ సూర్యాపేట ప్ర భుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ కొద్దిసేపటి తర్వాత మృతి చెందారు.తీవ్రగాయాలైన వెంకటశివశేషుబాబు చికిత్స పొందుతున్నారు.మృతుని తండ్రి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యం



నవతెలంగాణ-కోదాడరూరల్

పట్ట ణంలోని దుర్గా పురం సమీపంలో గల కేటీఎస్, రేస్ కాలేజ్ మధ్యలో ఖాళీ స్థలంలో విజయవాడ హైవే ను అనుకొని 70 సంవత్సరాల వయస్సు గల వృద్ధుడి మృతదేహం లభ్యమైన సంఘటన శనివారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గుర్తుతెలియని మృతదేహం దుర్గాపురం సమీపంలో పడి ఉన్నది అన్న నమ్మదగిన సమాచారం మేరకు పట్టణ పోలీసులు సంఘటనాస్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చనిపోయిన వ్యక్తి తెల్లటి చొక్కా ధరించి కళ్ళజోడు పెట్టుకొని ఉన్నాడు. మృతదేహం దుర్వాసన వెదజల్లుతుంది అని, గుర్తుప ట్టలేనంతగా మారినట్లు తెలిపారు. మృతుడికి సంబంధించిన వారు ఉంటే పట్టణ పోలీస్‌స్టేషన్‌లో సంప్రదించాలని ఎస్సై రంజిత్ ఠెడ్డి తెలిపారు.

ఎంజీయుకు 25 కంప్యూటర్లు అందజేత



నవతెలంగాణ-నార్కట్‌పల్లి

మహాత్మా గాంధీ యూనివర్సిటీలో నల్గొండ ప్లేస్మెంట్ సెల్ డాక్టర్ . వై ప్రశాంతి కోఆర్డినేటర్ ఆధ్వర్యంలో ఎడ్యునెట్ ఫౌండేషన్ న్యూఢిల్లీ , టాస్క్ హైదరాబాద్ వారి సహకారంతో సెంటర్ ఫర్ ఎక్సలెంట్ ను స్థాపించారు. ఈ సెంటర్‌కు 30 లక్షలతో ఎడ్యునెట్ ఫౌండేషన్ న్యూఢిల్లీ వారి సహకారంతో 25 కంప్యూటర్లు సర్వర్ ప్రొజెక్టర్స్‌ను స్పాన్సర్ చేశారు. ఈ సెంటర్ లో 5 రోజుల ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రిసోర్స్ పర్సన్స్ . పవన్ , సుమిత్ పర్యవేక్షణలో 25 మంది ఎంసీఏ , ఇంజనీరింగ్ అధ్యాపకులకు శిక్షణ ఇచ్చారు. యూనివర్సిటీ తో మూడు సంవత్సరాలు ఒప్పందం కుదుర్చుకున్నారు. ఈ ఒప్పందం ప్రకారం సెంటర్ ఫర్ ఎక్సలెంట్ కోఆర్డినేటర్ గా డైరెక్టర్, ప్లేస్మెంట్స్ డాక్టర్ వై ప్రశాంతి 150 మంది విత్ ఇంజనీరింగ్ విద్యార్థులకు అడ్వాన్స్ కంప్యూటర్ లాంగ్వేజ్ లు ఎస్ ఏ పి పైథాన్, మిషన్ లెర్నింగ్ మొదలగునవి సంస్థ ఆధ్వర్యంలో ట్రైనింగ్ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ అల్వాల రవి ,రిజిస్టర్ , ప్రొఫెసర్ అంజి రెడ్డి ,ఓఎస్డి టు బిసి , ఎడ్యునెట్ ఫౌండేషన్ న్యూఢిల్లీ వారి టీం నుండి రవీందర్ సింగ్, మహేష్, మోహన్ అలాగే టాస్క్ సంస్థ నుండి శ్రీకాంత్ సింహ డైరెక్టర్ ప్రదీప్ రెడ్డి సుధీర్ , ,అధ్యాపకులు ప్రొఫెసర్ రేఖ,డాక్టర్ హరీష్, డాక్టర్ జయంతి ప్రిన్సిపల్ సుధారాణి సంధ్యా, రాజేశ్వరి మౌనిక అశ్విని, డాక్టర్ రమణారెడ్డి , దుర్గాప్రసాద్, అవినాష్, మరేశ్వర్, శ్రీనివాస్ శివశంకర్ పాల్గొన్నారు.

బాబు జగ్జీవన్‌రామ్ త్యాగం చిరస్మరణీయం

తాటికొండ సీతయ్య



నవతెలంగాణ-తుంగతుర్తి

అట్టడుగు వర్గాల అభివృద్ధి కోసం తన జీవితాన్ని త్యాగంచేసిన మహనీయుడు, స్వాతంత్ర్య న మ ర యె ా ధ ు డి గా, కేంద్రమంత్రిగా, దేశ ఉపప్రధానిగా దేశానికి బాబు జగ్జీవన్‌రామ్ అందించిన సేవలు చిరస్మరణీయమని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మాజీ ఎంపీపీ తాటికొండ సీతయ్య అన్నారు.శనివారం బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి సందర్భంగా మండల కేంద్రంలో అంబేద్కర్ జాంబవంత యూత్ ఆధ్వర్యంలో వారి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు.తన 50 సంవత్సరాల రాజకీయ జీవితంలో బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం కృషి చేస్తూ మచ్చలేని రాజకీయ నాయకునిగా గుర్తింపు తెచ్చుకున్నారని గుర్తు చేశారు.నేటి యువత వారి ఆశయ సాధన కోసం కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు రాములు గౌడ్,రవికుమార్,మల్లేష్, వెంకటేష్,పరమేష్,సాయికిరణ్ తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-యాదగిరిగుట్ట

ఆలేర్ నియోజకవర్గానికి సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా మంజూరైన చెక్కులను శనివారం ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఆలేరు 14, ఆత్మకూరు 2 ,యాదగిరిగుట్ట ఐదు, గుండాల ఐదు, బొమ్మలరామారం రెండు, రాజపేట 2, తుర్కపల్లి ఐదు, మోటకొండూరు మండలం ఐదు చెక్కులను ఆయన చేతుల మీదుగా అందజేశారు.ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షులు అండెం సంజీవరెడ్డి, కాంగ్రెస్ నాయకులు జనగామ ఉపేందర్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి,కానుగు బాలరాజు, బందారపు భిక్షపతి పాల్గొన్నారు.



ఉత్తమ రైతు అవార్డు అందుకున్న రజితకు సన్మానం

నవతెలంగాణ-చౌటుప్పల్

చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో శనివారం మున్సిపల్ చైర్మెన్ వెన్‌రెడ్డి రాజు ఆధ్వర్యంలో చౌటుప్పల్ మండలం పెద్దకొండూరు గ్రామానికి చెందిన వాకిటి రజిత ఉత్తమ రైతు అవార్డు అందుకుంది.ఈ సందర్భంగా రజితను చైర్మెన్ పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మహిళా రైతు రజిత సేంద్రీయ ఎరువులతో పంటలు పండిస్తూ అందరికి ఆదర్శంగా నిలిచిందన్నారు.ఈ కార్యక్రమంలో మహిళలు పాల్గొన్నారు.



అంగన్వాడీ టీచర్స్, ఆయాల రిటైర్మెంట్ బెనిఫిట్స్ పెంచాలి

- సీఐటీయూ జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం

నవతెలంగాణ-భువనగిరికలెక్టరేట్

అంగన్వాడీ టీచర్లకు, ఆయాలకు సమ్మె సందర్భంగా ప్రభుత్వమిచ్చిన హామీని అమలు చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం డిమాండ్ చేశారు. శనివారం అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సీఐటీయూ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం మాట్లాడుతూ అంగన్వాడీ ఉద్యోగులు 24 రోజులుగా సమ్మె చేశారని అప్పటి ప్రభుత్వం, అధికారులు చర్చలు జరిపి రూ.5లక్షలు టీచర్స్‌కు, 2లక్షల రూపాయలు అంగన్‌వాడీ ఆయాలకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలని డిమాండ్స్ పెట్టగా రెండు లక్షల అంగన్వాడీ టీచర్లకు ఆయాకు లక్ష రూపాయలు ఇస్తామని హామీ ఇచ్చారన్నారు.వెంటనే వాటిని నెరవేర్చాలని డిమాండ్ చేశారు. 65 సంవత్సరాల వరకు అంగన్వాడీ కేంద్రానికి సేవ చేసిన ఉద్యోగులకు కనీస గౌరవ మర్యాదలలో కూడిన రిటైర్మెంట్ బెనిఫిట్స్ పెంచి ఇవ్వాలని డిమాండ్ చేశారు.కానీ గత ప్రభుత్వం దొంగచాటుగా ఇచ్చిన జీవో నెంబర్ 10 ప్రకారం టీచర్లకు రూ.లక్ష, ఆయాలకు రూ.50 వేలిస్తామని బీఆర్ఎస్ విధానాన్ని అమలు చేస్తామని నేటి కాంగ్రెస్ ప్రభుత్వం చెబుతుండడం సరికాదన్నారు.రిటైర్మెంట్ బెనిఫిట్స్ పెంచే వరకు పోరాటం కొనసాగుతుందని తెలిపారు.అనంతరం జిల్లా కలెక్టర్, స్త్రీ,శిశు సంక్షేమశాఖ జిల్లా అధికారికి వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి మాయ కృష్ణ,అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి సిలువేరు రామకుమారి, అంగన్వాడీ యూనియన్ నాయకులు ఉపేంద్ర,మురలమ్మ,పుష్పమ్మ, నిర్మలప్రకాష్,సరస్వతి, పూలబాయ్,అంజమ్మ,రోషమ్మ పాల్గొన్నారు.



'జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి'

నవతెలంగాణ-ఆలేరుటౌన్

జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం తమ సంఘం నిరంతరం ముందుండి పోరాడుతుందని టీయూడబ్ల్యూజే (ఐజేయూ) జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు యంబనర్సింహులు, పోతంశెట్టి కర్నాకర్ అన్నారు.శనివారం మండలకేంద్రంలో నిర్వహించిన ఆ సంఘం మండల కమిటీ సమావేశంలో వారు మాట్లాడారు. రాష్ట్రంలో, దేశంలో గొప్ప గుర్తింపు కలిగిన సంఘం తమదేనన్నారు. జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలతో పాటు, ఇందిరమ్మ ఇళ్లను నిర్మించి ఇవ్వాలని కోరారు.సమాజానికి దోహదపడే మంచివార్తలు రాసిమంచి గుర్తింపు తెచ్చుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా అమరులైన జర్నలిస్టులకు నివాళులర్పించారు. నూతన సభ్యులుగా చేరిన పలువురికి సభ్యత్వాలు అందజేశారు. అనంతరం నూతన మండల కమిటీని ఎన్నుకున్నారు.ఈ సమావేశంలో ఆలేరు,మోటకొండూర్ మండ లాల నాయకులు మహమ్మద్ ఖుర్షీద్‌పాషా,తోట మల్లయ్యపీ.మాధవరెడ్డి, ముల్లెక్కల రవి కుమార్, సూర్యంగ శ్రీనివాస్, ఉస్మాన్,మహేందర్, బైరి విశ్వనాథం,జూకంటి బాబు,కొరుటూరి ఉపేందర్, పోతుగంటి సంపత్‌కుమార్, సందేన శంకర్,జహంగీర్, శ్రీనివాస్, సిద్ధార్థ తదితరులు పాల్గొన్నారు.



పీఈటీ మధుసూదన్‌కు ఘనసన్మానం

నవతెలంగాణ-ఆలేరుటౌన్

మోటకొండూరు మండలం అమ్మనబోలు గ్రామంలో ప్రాథమికోన్నత పాఠశాల పీఈటీగా విధులు నిర్వహిస్తూ, ప్రమోషన్‌లో భాగంగా ఆలేరు మండలం శారాజిపేట ఉన్నత పాఠశాలలో బదిలీపై వచ్చిన గడసంతుల మధుసూదన్‌ని, ఆలేరు మండల కేంద్రంలో శనివారం మిత్రులు శాలువాతో ఘనంగా సన్మానం చేశారు.శుభాకాంక్షలు, అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మల్లెలశ్రీకాంత్, ఆలేటిఅజయ్, ఆలేటి పాండు, అంగడి ఆంజనేయులు, ఆలేటి స్వామి తదితరులు పాల్గొన్నారు.



పీడిత వర్గాల ఆశాజ్యోతి బాబుజగ్జీవన్‌రామ్

నవతెలంగాణ-భువనగిరిఅర్బన్

మాజీ భారత ప్రధాని, సంఘసంస్కర్త, పీడిత వర్గాల ఆశాజ్యోతి బాబు జగ్జీవన్‌రామ్ అని పురపాలక సంఘం చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం ఆయన వర్ధంతి సందర్భంగా పట్టణ కేంద్రంలోని విగ్రహానికి దళిత సంఘాల ఆధ్వర్యంలో పూలమాలలేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల ఐక్యవేదిక జిల్లా నాయకులు బట్టు రామచంద్రయ్య, మాజీ మున్సిపల్ చైర్మెన్ బర్రె జహంగీర్, మాజీ మున్సిపల్ చైర్మెన్ ఎనబోయిన ఆంజనేయులు, మాజీ వైస్ చైర్మెన్ చింతల కిష్టయ్య కౌన్సిలర్లు ఈరపాక నర్సింహ, బానోత్ వెంకట్‌నాయక్, ఎండి అజీమ్, నాయకులు నాగారం అంజయ్య, సుదర్శన్, గ్యాస్‌చిన్న, నల్ల కృష్ణ, బండారు రవి వర్ధన్, సిర్పంగి శివలింగం, జనగాం పాండు, కర్తల శ్రీనివాస్, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఇటుకల దేవేందర్, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు దుబ్బ రామకృష్ణ పాల్గొన్నారు.



భువనగిరిలో..

యాదగిరిగుట్ట: గుట్టలో బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి నిర్వహించారు.జగ్జీవన్ రామ్ విగ్రహానికి ప్రభుత్వ విప్ పూలమాలలేసి నివాళులర్పించారు.ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో కూడా వర్ధంతి నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు మందశంకర్,మున్సిపల్ కౌన్సిలర్ బుడిద సురేందర్ దేవస్థానం రిటైర్డ్ ఏఈఓ మేడిశివకుమార్, దళితనాయకులు సాదువెల్లికుమార్, లక్ష్మీనారాయణ, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత

నవతెలంగాణ-రాజపేట

రాజపేట మండలం రఘునాథపురం గ్రామ వాస్తవ్యురాలు ఆర్.చంద్రకళ, పాముకుంట గ్రామ వాస్తవ్యుడు మల్లయ్యలకు శనివారం సీఎంఆర్ సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అందజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు నమిల మహేందర్‌గౌడ్, కిసాన్ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుడిగే పెంటయ్యగౌడ్, యువజన విభాగ మండల శాఖ అధ్యక్షులు ఇంజ నరేష్, రఘునాథపురం అధ్యక్షులు రమేష్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ సాయుధ పోరాటమిచ్చిన స్ఫూర్తితో పోరాటాలు

నవతెలంగాణ-ఆలేరుటౌన్

నాటి తెలంగాణ సాయుధ పోరాటం ఇచ్చిన పోరాట చైతన్యంతో, భూపోరాటాలను నిర్మించి, భూమి సమస్య పరిష్కారం కోసం పోరాడాల్సిన అవసరం ఉందని అఖిల భారత రైతు కూలి సంఘం రాష్ట్ర నాయకులు మందారి డేవిడ్‌కుమార్ అన్నారు. ఆలేరు పురపాలక సంఘం శాయిగూడెంలో జిల్లా ప్రజా సంఘాల ప్రతినిధుల సమావేశం శనివారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం భారతదేశంలో భూమి సమస్యను గుర్తిస్తూ వ్యవసాయక విప్లవం ప్రాధాన్యత గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.జనార్దన్, ఏ ఐ కేఎంఎస్ జిల్లా అధ్యక్షులు చిరబోయిన రాజయ్య ఏఐకెఎంఎస్. జిల్లా ప్రధాన కార్యదర్శి బేజాడికుమార్, పీఓడబ్ల్యూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.సీత, ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షులు పద్మ సుదర్శన్, పీవైఎల్ జిల్లా అధ్యక్షులు సాధుల శ్రీకాంత్, ఇఫ్టూ జిల్లా నాయకులు ఇక్కిరికుమార్, గోపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రైతు సహకార సంఘం జెండావిష్కరణ

నవతెలంగాణ-మోత్కూర్

అంతర్జాతీయ సహకార వారోత్సవం సందర్భంగా శనివారం మోత్కూర్ రైతు సేవాసహకార సంఘం కార్యాలయంలో సింగిల్ విండో చైర్మెన్ పేలపూడి వెంకటేశ్వర్లు, సహకార సంఘం జెండాను ఎగురవేశారు.ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు జిట్టా లక్ష్మయ్య సెక్రెటరీ కే.వరలక్ష్మి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



బీకేఎస్ గౌరవ సలహాదారులుగా వంచ వీరారెడ్డి, అధ్యక్షులుగా పారుపల్లి సంజీవరెడ్డి ఎన్నిక

నవతెలంగాణ-రాజపేట

భారతీయ కిసాన్ సంఘ్ రాజపేట మండల కమిటీని శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.భారతీయ కిసాన్ సంఘ్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రాజపేట మండల కమిటీ ఎన్నిక ఏకగ్రీవంగా చేపట్టారు.మండల గౌరవ అధ్యక్షులుగా వంచవీరారెడ్డి, అధ్యక్షులుగా పారుపల్లి సంజీవరెడ్డి, ఉపాధ్యక్షులుగా రావుల సుధాకర్, కార్యదర్శిగా బూరుగు భాస్కర్‌రెడ్డి, సహాయ కార్యదర్శిగా చింతల జయరాములు, సభ్యులుగా ప్రభాకర్, గౌరవ సలహాదారులుగా వంచ వీరారెడ్డిలను ఎన్నుకున్నారు.ఎన్నిక కాబడిన సభ్యులందరికీ భారతీయ కిసాన్ సంఘ్ జిల్లా కమిటీ తరపున ధన్యవాదాలు తెలిపారు.



ఆర్థిక సాయం అందజేత

నవతెలంగాణ-వలిగొండరూరల్

మండలంలోని నాతాళ్ళగూడెంకు చెందిన మస్కు ముత్యాలు ఇటీవల అనారోగ్యానికి గురై ఆస్పత్రి పాలు కావడంతో మాందాపురంకు చెందిన ప్రవాస భారతీయులు సోలిపురం శ్రీకాంత్‌రెడ్డి సౌజన్యంతో ఏర్పాటుచేసిన రూ.10 ఆర్థిక సాయాన్ని మాజీ ఎంపీటీసీ ఉద్దగిరి భాస్కర్ బాధిత కుటుంబానికి అందజేశారు.ఈ కార్యక్రమంలో ఉద్దగిరి సైదులు, మస్కు నర్సింహ, ఉద్దగిరిశంకరయ్య, సంజీవ, పొట్టల కాశయ్య, కొమిరి ముత్యాలు, మస్కుబుచ్చయ్య, ఉద్దగిరి పెద్దబాలయ్య, బండారి నర్సింహ, మస్కు పరుశరాం తదితరులు పాల్గొన్నారు.



గంజాయి మహమ్మారిని అరికట్టాలి

- డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేశ్

నవతెలంగాణ-వలిగొండరూరల్

గంజాయి మహమ్మారి పట్టణ ప్రాంతాలను వదిలి గ్రామాల వరకు విస్తరించిందని, దీనిపై ప్రభుత్వ అధికారులు పోలీస్ యంత్రాంగం కనీసం పట్టించుకునే పరిస్థితి లేదు, వెంటనే ప్రభుత్వ అధికారులు స్పందించి గంజాయి నియంత్రణ చర్యలు చేపట్టాలని డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్ డిమాండ్ చేశారు. శనివారం మండలంలోని పులిగిల్ల గ్రామంలో యువజన సర్వే నిర్వహించి అనంతరం వారు మాట్లాడారు.గతంలో పట్టణ ప్రాంతాలకు పరిమితమైన గంజాయి గ్రామీణ ప్రాంతాలకు విస్తరించి ప్రధానంగా యువతను వారి ఆరోగ్యాలను పాడు చేస్తుందని, అదేవిధంగా అతి చిన్న వయసులో గంజాయికి బానిస కావడం వల్ల యువత భవిష్యత్‌నాశనమై చిన్నవయసులోనే ప్రాణాలు వదులుతున్న పరిస్థితి ఉందన్నారు.ప్రభుత్వం నుండి కనీసం ఇప్పటివరకు ఎలాంటి అవగాహనా సదస్సులు కానీ, నియంత్రణ చర్యలుగాని ప్రారంభించిన పరిస్థితి లేదన్నారు.ఈ కార్యక్రమంలో ఆ సంఘం మాజీ జిల్లా కమిటీ సభ్యులు వడేమాను మధు, కేవీపీఎస్ జిల్లా నాయకులు వేముల అమరేందర్, డీవైఎఫ్ఐ నాయకులు వేముల జైపాల్, వడ్డేమోని రవి,వేముల రమేష్, ఉపేందర్, వరికుప్పల నర్సింహ, వడ్డేమాని రవి తదితరులు పాల్గొన్నారు.



జాబ్‌మేళాకు విశేష స్పందన



నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

వికలాంగుల సాధికారత కలిగిన వ్యక్తుల కోసం సమర్థనమ్ ట్రస్ట్ నిర్వహిస్తున్న జాబ్‌మేళా వికలాంగులకు ఉపాధి , కెరీర్ వృద్ధికి అవకాశాలను కల్పించడం ద్వారా వికలాంగులకు సాధికారత కల్పించే లక్ష్యంతో సమర్థనం ట్రస్ట్ ఫర్ ది డిజేబుల్డ్ ద్వారా జాబ్‌మేళా నిర్వహించారు.శనివారం భువనగిరి జిల్లా కేంద్రంలోని బంజారాహిల్స్‌లో ఉన్న శ్రీ సాయి కృప డిగ్రీ పీజీ కళాశాలలో జాబ్ మేళా నిర్వహించగా, జాబ్ మేళా ప్రోగ్రాంకు డీఆర్డీఏ నుండి జేడీఎం కొత్తపల్లి రాజు, పాన్ ఇండియా ప్లేస్మెంట్ హెడ్ సమర్థన్ ట్రస్ట్ బెంగళూరు నుండి కె.సతీష్‌తో పాటు ఎన్.మల్లికార్జున్ హెచ్‌ఆర్‌హెడ్, పి.శ్రీనివాస్ రీజినల్ హెడ్, ప్లేస్మెంట్ హెడ్ క్రితం ఎం.శ్రీనివాస్, సెంటంహెడ్ నల్లపు శ్రవణ్ పాల్గొని జ్యోతి ప్రజ్వల చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కృషి ఐటీఐ శ్రీ సాయికృప డిగ్రీ అండ్ పీజీ కళాశాల కరస్పాండెంట్ దరిపల్లి ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ ఈ రోజు జరిగిన జాబ్‌మేళా నందు దాదాపుగా 956 మంది అభ్యర్థులు హాజరవగా దానిలో 118 మంది విద్యార్థులు జాబ్ కొరకు అర్హత సాధించారన్నారు.ప్రతిఏడాది ఇలాంటి జాబ్‌మేళాలు నిర్వహిస్తామన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వికలాంగులతో సహా ప్రతిఒక్కరికి శ్రామికశక్తికి అర్థవంతంగా సహకరించడానికి సమాన అవకాశాలు సృష్టించ బద్ధాయన్నారు. కమ్యూనికేషన్ స్కిల్స్‌తో నైపుణ్యం ఉన్నవారికి ఎప్పుడు మంచిఅవకాశాలే ఉంటాయన్నారు.ఈ కార్యక్రమంలో కృషి ఐటీఐ ప్రిన్సిపాల్ రామోజీరమేశ్శ్రీ, వాగ్దేవి జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్శ్రావణ్‌రెడ్డి,అధ్యాపకులు, పాల్గొన్నారు.

అరుణాచలం గిరి ప్రదక్షిణకు వెళ్లే భక్తులకు ప్రత్యేకబస్సులు

నవతెలంగాణ-ఆలేరుటౌన్

అరుణాచలం గిరిప్రదక్షిణకు వెళ్లే భక్తుల సౌకర్యార్థం తేదీ 19 నుండి శుక్రవారం రాత్రి 08 గంటలకు యాదగిరిగుట్ట ఆర్టీసీ డిపో నుండి బస్సులు నడుపుతున్నట్టు ఆర్టీసీ అధికారులు శనివారం తెలిపారు.20వ తేది శనివారం ఉదయం 08 గంటలకు "కాణిపాకం వినాయక స్వామి దర్శనం చేసుకొని, మద్యాహ్నం భోజనం తరువాత, 02 గంటలకు కాణిపాకం నుండి బయలుదేరి సాయంత్రం 05 గంటలకు ,శ్రీపురం గోల్డెన్ టెంపుల్ దర్శనం, అనంతరం అ ప్రత్యేక బస్సులు అదే రోజు రాత్రి 08.30 గంటలకు గోల్డెన్ టెంపుల్ నుండి బయల్దేరి రాత్రి 12 గంటల లోపు అరుణాచలం చేరుకొని, తెల్లవారితే ఆదివారం 21 వ తేదీన పౌర్ణమి రోజున అరుణాచల గిరి ప్రదక్షిణ' పూర్తి చేసుకొని, సాయంత్రం 05.గంటలకు యాదగిరిగుట్టకు తిరుగు ప్రయాణం ఉంటుందన్నారు. తేది: 22 సోమవారం ఉదయం 08 గంటలకు యాదగిరిగుట్ట కు చేరుకుంటుందని తెలిపారు. బస్సు చార్జీల వివరాలు: (టోల్ ప్లాజా, బార్డర్ టాక్స్ కలిపి) సూపర్‌లగ్జరీ బస్సు,పెద్దలకు రూ.4వేలు, చిన్నపిల్లలకు రూ.2వేలు టికెట్ ధర ఉంటుందన్నారు. టీ, టిఫిన్, భోజనం, దర్శనం టికెట్లు మరియు వసతి ఖర్చులు ఎవరివి వారే భరించాలని తెలిపారు. మరిన్ని వివరాలకు 9885103165, 7382836203, 9154298676, 9959226310 ఫోన్ నెంబర్లను సంప్రదించాలన్నారు.

పాఠశాలలకు నాణ్యమైన బియ్యం సరఫరా చేయాలి



నవతెలంగాణ-రామన్నపేట

ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు పంపిణీ చేసే బియ్యం అంత నాణ్యతగా లేవని, నాణ్యమైన బియ్యాన్ని సరఫరా చేయాలని టీఎస్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి నకిరేకంటి గణేష్, తెలుగు యువత మండల అధ్యక్షులు ఫజల్ బేగ్, టీఎస్ఎస్ఎఫ్ మండల నాయకులు కుర్మ మహేందర్ ప్రభుత్వాన్ని కోరారు.శనివారం మండల కేంద్రంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలను టీఎస్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో నాయకులుతో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రాథమిక పాఠశాలలో పిల్లలకు పెట్టి భోజనంలో పురుగులు వస్తున్నాయని మా దృష్టికి రావడంతో పాఠశాలలను తనిఖీ చేశాం ఎంత దారుణమైన పరిస్థితి ఉందనేనన్నారు.వారు తినే అన్నంలో రాళ్లు, పురుగులు, వెంట్రుకలు వస్తున్నాయని పిల్లలు తెలుపుతుంటే బాదేసిందన్నారు. స్వత అధికారులు ఆకస్మిక తనిఖీలు చేయాలని వారు కోరారు. ప్రాథమిక పాఠశాలలో టీచర్ల కొరత కూడా ఉందని, గమనించిన ప్రతి విషయాన్ని వినతిపత్రం ద్వారా కలెక్టర్‌కు, డీఈఓకు అందజేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాసమస్యలు పరిష్కరించాలి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యలు పరిష్కరించాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చెక్క వెంకటేష్ కోరారు.ఆలేరు మండల కేంద్రంలో శనివారం ఆ పార్టీ కార్యాలయంలో ఇంటి స్థలం లేని వారితో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన పేదలకు రేషన్ కార్డులు లేక ఇంటి స్థలాలు లేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో బొడ్డు అంజనేయులు, జంగ సరళ, నమిల సామి, చింతకింది వాసుదేవ్, జహంగీర్‌బీ, చొప్పరి అండాలు, ఈదునూరి భాగ్య, చొప్పరి మంజుల, చొప్పరి కవిత,లక్కాకుల కనకమ్మ ,చంద్రకళ,పొన్నబోయిన రవి తదితరులు పాల్గొన్నారు.

అంతర్జాతీయ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ దినోత్సవం

నవతెలంగాణ-ఆలేరుటౌన్

అంతర్జాతీయ పీఏసీఎస్,ప్రాథమిక వ్యవసాయ సహకార దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆలేరు మండల కేంద్రంలో పీఏసీఎస్ చైర్మెన్ మొగలగాని మల్లేశం, ప్రాథమిక వ్యవసాయ సహకారసంఘం జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాథమిక వ్యవసాయ సహకార ఏర్పాటుతోనే రైతువ్యవస్థ బలోపేతమైందన్నారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ వైస్‌చైర్మెన్ చింతకింది చంద్రకళ, మురహరి, ఆలేరు మున్సిపల్ కౌన్సిలర్ ఉత్తశమంతరెడ్డి, డైరెక్టర్లు, కుళ్ల సిద్దులు, గవ్వల నర్సింహులు, కేతావత్ సుందరయ్య, బీసా కృష్ణంరాజు, వట్టిపల్లి స్వామి, కే.సాగర్‌రెడ్డి, మారుపెళ్లి భిక్షపతి, దారెడి శేఖర్‌రెడ్డి, బైరపాక లక్ష్మీ, దడిగే అంజయ్య, ఆరె మల్లేశం, సీఈఓ ఇందూరు వెంకటరెడ్డి, స్టాఫ్‌అసిస్టెంట్ శ్రీనివాస్‌రెడ్డి, క్యదరగలమధు, చింతకింది ప్రభాకర్, గోవింద్, కార్తీక్, సంజయ్, రైతులు, సిబ్బంది పాల్గొన్నారు.



కార్మికుల డిమాండ్స్ డే ను జయప్రదం చేయండి

- సీఐటీయూ జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం

నవతెలంగాణ-రామన్నపేట

ఈనెల 10న నిర్వహించే కార్మికుల డిమాండ్స్‌డేను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం పిలుపునిచ్చారు. మండలంలోని కక్కిరేణి గ్రామంలో శనివారం అన్ని రంగాల కార్మికులతో కలిసి సీఐటీయూ గ్రామ కమిటీ సమావేశం నాయకులు ఉప్పునూతల నరసింహ అధ్యక్షతన నిర్వహించారు.అనంతరం కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జులై 10న కార్మికుల హక్కుల (కోరికల)దినంగా గుర్తించబడిన రోజు అని అన్ని రంగాల కార్మికులు మండల కేంద్రాల్లో ఉన్న తహసీల్దార్ కార్యాలయం ముందు నిర్వహించే ధర్నాలో అధిక సంఖ్యలో కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. దేశంలో మోడీ ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్ తీసుకొచ్చి కార్మికుల కోసం ఉపయోగపడే హక్కులను కాలరాసే ప్రయత్నం చేస్తుందని, కార్మికులందరూ ఐక్యంగా ఉండి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబించే కార్మిక వ్యతిరేక విధానాలపై అన్ని రంగాల కార్మికులు కలిసి ఐక్యంగా పోరాటాలు నిర్వహించాలని కార్మికులను కోరారు. సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు గొరిగే సోములు మాట్లాడుతూ భవన కార్మికుల మాదిరిగా సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి హమాలీ,ఇతర రంగాల కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటుచేసి బీమా సౌకర్యం కల్పించాలని, అన్ని గ్రామాలలో ఉన్న వివిధ రంగాల కార్మికుల హక్కుల కోసం అందరూ ఐక్య పోరాటాలు చేసి సమస్యలను సాధించే విధంగా కృషి చేయాలని కోరారు.అనంతరం సీఐటీయూ గ్రామనూతన కమిటీని ఎన్నుకున్నారు.కన్వీనర్‌గా జోగు కిషన్, కమిటీ సభ్యులుగా తెడ్ల బోద్రయ్య, వేముల వెంకన్న, బడే చిన్న సత్తయ్య, కోట వెంకన్న, మేడబోయిన నర్సింహ, చిల్ల లింగమ్మలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు బందెల భిక్షం, మండల కార్యదర్శి నకిరేకంటి రాము, వేముల సైదులు, కోళ్ల గణేష్, కొంపెల్లి నర్సింహ, భిక్షం, కవిత, సుభద్ర, యశోద తదితరులు పాల్గొన్నారు.



50 కిలోల బియ్యం అందజేత

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

భువనగిరి మండలం చందుపట్ల గ్రామం నిరుపేద కుటుంబానికి చెందిన చాట్లఎల్లయ్య ఈ మధ్యకాలంలో అనారోగ్య కారణంతో మృతి చెందగా ఆ గ్రామ మాజీ సర్పంచ్ చిన్నం శ్రీనివాస్ 50 కిలోల బియ్యం అందజేశారు.ఈ కార్యక్రమంలో చీదరకంటి సురేష్, రాచమల్ల నరేష్ సుబ్బూర్ బీరప్ప, తోటకూరి మల్లయ్య, ఒంటెద్దు బాలనర్సింహ, భువనగిరి కిష్టయ్య, వల్లపు కిష్టయ్య జమ్ముల యాద నర్సయ్య, మూషపాక ఎల్లేష్ పాల్గొన్నారు.

ఎంపీపీని సన్మానించిన ఉపాధ్యాయులు

నవతెలంగాణ-బొమ్మలరామారం

విద్యతోపాటు అన్ని రంగాల్లో ముందుకొచ్చిన ఎంపీపీ చిమ్ముల సుధీర్‌రెడ్డిని ఉపాధ్యాయులు అభినందించారు.మండలంలోని ప్యారారం గ్రామంలో శనివారం మర్యాదపూర్వకంగా ఉపాధ్యాయులు కలిశారు. మేము చదువు చెప్పిన విద్యార్థి, విద్యతోపాటు అన్ని రంగాల్లో ముందుకు వచ్చాడని మాకెంతో సంతోషకరమని తెలిపారు. ఎంపీపీగా మండలంలో చేసిన సేవలు కొనియాడారు.ముఖ్యంగా విద్యావైద్యం విభాగంలో చేసిన సేవలు మరువలేనివన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యాసాగర్, రిటైర్డ్ జీహెచ్ఎం జలాల్‌పూర్ పెండెం నాగార్జున, ఋషిహాజీ, వారి తల్లి స్నేహలత, సోదరులు సురేష్‌రెడ్డి,మాజీ సర్పచ్ గోపాల్‌గౌడ్, మాజీ వార్డు సభ్యులు సత్తయ్య, నర్సింహులు, గ్రామస్తులు రాంరెడ్డి, వెంకట్‌రెడ్డి, బాల్‌రెడ్డి, బాలరాజు, మైసయ్య గౌడ్, నర్సింహారెడ్డి,మల్లారెడ్డి, యువకులు తరిగొప్పుల రాజు, కర్ణాకర్‌గౌడ్, భానుయాదవ్, బీజేపీ యువ మోర్చా నాయకులు భీమ్ రాజు తదితరులు పాల్గొన్నారు.



శ్యామ్‌ముఖర్జీ జయంతి

నవతెలంగాణ-బొమ్మలరామారం

మండలంలోని శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు అనంతరం అమ్మ పేరుతో మొక్కలు నాటే కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలో పలుచోట్ల మొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు రవీందర్‌రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి భీమరిరాజు,రామిడి బాలకృష్ణారెడ్డి, కుర్మిళ ఈశ్వర్ గౌడ్ ఎల్లబోయిన రవిశంకర్ ముదిరాజ్, గుండ్ల గోపాల్‌గౌడ్, ముక్కర్ల గణేష్‌యాదవ్, తాళ్ల బాలరాజుగౌడ్, వట్టిపల్లి గోపాల్, ఉడతల రాజేష్‌గౌడ్, జూపల్లిసాయి, ప్రవీణ్‌రెడ్డి, భరత్ తదితరులు పాల్గొన్నారు.

ఆలేరుటౌన్ : మండలంలోని కొలనుపాక గ్రామంలో బీజేపీ మండల అధ్యక్షుడు పూజారి కుమారస్వామి గౌడ్ ,డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి పూలమాలలేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి అంకిరెడ్డి శీను, ఉపాధ్యక్షుడు మాస పేట రాజు, జిల్లా కార్యవర్గ సభ్యుడు భోగ శ్రీనివాస్, యువ మోర్చా జిల్లా అధికార ప్రతినిధి తెరల శంకర్, మండల యువ మోర్చా అధ్యక్షుడు మధు, సీనియర్ నాయకులు తీరాల నరసింహులు, మిట్టపల్లి భాస్కర్, అంకం శ్రీనివాస్, సందీప్, శ్రీకాంత్, కిషోర్, పరశురాములు, భాను తదితరులు పాల్గొన్నారు.

బీసీ విద్యార్థి సేన జిల్లా అధ్యక్షునిగా పవన్ కళ్యాణ్



నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

బీసీ విద్యార్థి సేన జిల్లా అధ్యక్షులుగా దొంగరి పవన్ కళ్యాణ్‌ని నియమిస్తున్నట్లు బీసీ సంఘం జాతీయ అధ్యక్షులు, ఎంపీ ఆర్. కృష్ణయ్య శనివారం నియామక పత్రం అందజేశారు. విద్యారంగ సమస్యల పరిష్కారం, విద్యార్థుల ఉన్నత భవిష్యత్తుకే పోరాడాలని ఆయన సూచించారు. తన నియామకానికి సహకరించిన బీసీ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య, రాష్ట్ర అధ్యక్షులు వేముల రామకృష్ణకు పవన్ కళ్యాణ్ ధన్యవాదాలు తెలిపారు. విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం తన వంతు కృషి చేస్తానని ఆయన తెలిపారు. సూర్యాపేట జిల్లా ఉపాధ్యక్షులుగా వినయ్ కుమార్, ప్రధాన కార్యదర్శిగా కేసరపు గోవిక్, కార్యదర్శిగా ఉమేష్, ఉపేందర్ లను ఎన్నుకున్నారు.

కడపర్తి పాఠశాలలో ఉపాధ్యాయులకు ఘన సన్మానం



నవతెలంగాణ-నకిరేకల్

మండలంలోని కడపర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బదిలీపై ఇతర పాఠశాలకు వెళ్లిన ఉపాధ్యాయులు పదోన్నతి పొందిన ఉపాధ్యాయులకు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఉషారాణి అధ్యక్షతన ఘనంగా వీడ్కోలు సమావేశం జరిగింది. ఈ సందర్భంగా పదోన్నతి పై వెళ్లిన పి రామలింగయ్య, బదిలీపై వెళ్లిన కే చంద్ర రెడ్డి, ఎస్ కే యాకూబ్ అలీ, ఆర్. వెంకన్న, సిహెచ్ వెంకటయ్య ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. నూతనంగా పాఠశాలకు విచ్చేసిన పద్మ, పుష్పలత, సతీష్, నాగరాజు ఉపాధ్యాయులకు ఆహ్వానం పలికారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సుధీర్, ఉపేందర్, పవన్, శివ తదితరులు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో స్థానికులు గిలకత్తుల సత్తయ్య, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ కర్నే మల్లీశ్వరి పాల్గొన్నారు.

బునాదిగానికాలువకు మోక్షం ఎప్పుడో..?

- ఎప్పటివరకు పూర్తి చేస్తారో గడువు పెట్టగలరా
- అడ్డగూడూర్ ప్రాంత ప్రజలకు 24 గంటల వైద్యం అందించాలి
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి. జహంగీర్





నవతెలంగాణ-నల్లగొండడెస్క్

బునాదిగానికాలువకు మోక్షం ఎప్పుడోనని, ఎప్పటివరకు పూర్తి చేస్తారో కనీసం గడువు పెట్టగలరా అని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్ ప్రశ్నించారు.శనివారం అడ్డగూడూరు మండలంలో ఆ పార్టీ మండలకార్యదర్శి బుర్రు అనిల్‌కుమార్ ఆధ్వర్యంలో సీపీఐ(ఎం) పోరుబాట కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా జహంగీర్ మాట్లాడుతూ అడ్డగుడూర్ మండలానికి బునాదిగాని కాల్వ రెండు దశాబ్దాలుగా వెనుకబాటుకు గురైపోతుంది తప్ప పట్టించుకునే నాథుడే లేడని విమర్శించారు.అక్కడి ప్రజాప్రతినిధులు ప్రజలను మోసం



చేస్తున్నారు తప్ప ప్రజల అవసరాలను పట్టించుకునే పరిస్థితిలో లేరన్నారు.సాగు,తాగునీటి కోసం ఇంకా ఎన్ని దశాబ్దాలుగా వేచిచూడాలన్నారు.బునాదిగాని కాలువ పూర్తికి ఒక గడువు పెట్టి రాష్ట్ర ప్రభుత్వంతో మాట్లాడి నిధులు తీసుకొచ్చి పనులు ప్రారంభించాలని డిమాండ్ చేశారు.అడ్డగూడూర్ మండల కేంద్రంలో ఉన్నటువంటి ప్రభుత్వ దవాఖానను సందర్శించి మండల వ్యాప్తంగా ఇప్పుడు ఉదయం 9:00 నుంచి సాయంత్రం 4:00 గంటల వరకు మాత్రమే వైద్య సేవలు కొనసాగుతున్నాయన్నారు.దీని వలన ప్రాంత ప్రజలకు తీవ్రమైన అన్యాయం జరుగుతుందని వాపోయారు.వెంటనే 24 గంటల వైద్య సేవలు అందించి ప్రజలకు న్యాయం చేసే విధంగా స్థానిక ఎమ్మెల్యే చొరవ తీసుకోవాలని కోరారు.ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దాసరి పాండు మాట్లాడుతూ మండలంలో అన్ని గ్రామాలకు లింక్ రోడ్డు సౌకర్యం ఉంది కాని అది పూర్తిస్థాయిలో లేనందున ప్రజలు మండలకేంద్రానికి రావడానికి ఇబ్బంది పడుతున్నారని తెలిపారు.వెంటనే లింక్ రోడ్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.అనంతరం జిల్లా కార్యదర్శి సమక్షంలో గోవిదపురం గ్రామం నుంచి పసల థామస్ సీపీఐ(ఎం) పార్టీకి ఆకర్షితుడై పార్టీలో చేరాడు.ఈ సందర్భంగా థామస్ మాట్లాడుతూ ప్రజలను మోసం చేస్తే నాయకులు ఉన్నారు తప్ప ప్రజలను ప్రజల బాగోగులను చూసే నాయకులు లేరన్నారు.ప్రజల కోసం పోరాటం చేసే కమ్యూనిస్టు పార్టీలో చేరినందుకు అందరికి ధన్యవాదాలు తెలువుతున్నట్టు తెలిపారు.పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు, రైతుసంఘం నాయకులు పైళ్ల యాదిరెడ్డి, మండల కమిటీ సభ్యులు చిత్తలూరి మల్లయ్య,శీలం శ్రీనివాస్, రాయిలా రాజ్‌కుమార్, గోవిందు, బాలసౌరి, చింటూ, ఆకాష్ తదితరులు పాల్గొన్నారు.

'సీసీరోడ్లు నిర్మించాలి'

భువనగిరి అర్బన్ : భువనగిరి పట్టణంలోని తారకరామనగర్ 32 వార్డులో సీసీరోడ్లు, డ్రయినేజీ సమస్యలను పరిష్కరించాలని సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ కోరారు.శనివారం సీపీఐ(ఎం) పోరుబాట కార్యక్రమంలో భాగంగా 32 వార్డులో ఉన్న సమస్యలను పరిశీలించామన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తారకరామనగర్‌లో డ్రయినేజీ లేక, సీసీ రోడ్ల నిర్మాణం లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు.నల్లా కనెక్షన్ల కోసం సీసీ రోడ్లను తవ్వి వదిలేశారన్నారు.వార్డులో సీసీరోడ్లు పూర్తి నిర్మాణంలో లేవవారన్నారు.డ్రయినేజీలు లేకపోవడంతో మురుగునీరు రోడ్లపై ప్రవహి స్తుందన్నారు.హాస్టల్ పక్కన రోడ్డు నిర్మాణం లేక చెట్లు ఏపుగా పెరగడంతో పాటు పందులు స్వైరవిహారం



చేస్తున్నాయన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ నాయకులు వల్దాస్ అంజయ్య, బందెలఎల్లయ్య, వనంరాజు, చింతలశివ, ఈర్ల రాహుల్, కొత్తలక్ష్మయ్య,కదిరి అంజయ్య, ఇండ్ల పోచయ్య, వల్దాస్ జంగమ్మ, బొమ్మ జ్యోతి, మారబోయిన సాలమ్మ,జిన్న వెంకటేశం, వల్దాస్ జన్నయ్య పాల్గొన్నారు.

డ్రయినేజీ సమస్యను పరిష్కరించాలి

సిపిఎం డిమాండ్

భూదాన్‌పోచంపల్లి : పోచంపల్లి పట్టణకేంద్రంలోని ఐదోవార్డులో డ్రయినేజీ సమస్యను వెంటనే పరిష్కరించాలని సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి కోడె బాలనర్సింహ డిమాండ్ చేశారు శనివారం ఆ పార్టీ ఆధ్వర్యంలో పోచంపల్లి పట్టణ కేంద్రంలోని ఐదో వార్డులో గల డ్రయినేజీని సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో హడావిడిగా డ్రయినేజీ నిర్మాణం చేపట్టి పూర్తి చేయకుండానే వదిలేశారన్నారు.తద్వారా మురుగునీరంతా ఒకే దగ్గర ఏర్పడి దుర్వాసన వస్తుందని, చుట్టు ప్రక్కన ఇంటి వారికి ఇబ్బందులు తప్పడం లేదన్నారు.రెండిండ్ల మధ్య డ్రయినేజీ నిర్మాణం చేపట్టకుండా వదిలేయడంతో అక్కడ మురుగునీరు ఆగి దుర్వాసన వస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో మండలకార్యదర్శి వర్గ సభ్యులు కోటరామచంద్రారెడ్డి ,మంచాలమధు, పట్టణ కమిటీ సభ్యులు దుబ్బాక జగన్, కాలనీవాసులు వెంకటేశ్, ధనుంజయ పాల్గొన్నారు.

పేదలందరికీ ఇళ్లు మంజూరు చేయాలి

వలిగొండరూరల్:అసెంబ్లీ,పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ప్రజలకు కాంగ్రెస్ ఇచ్చిన ఎన్నికల హామీలను నిలబెట్టుకోవాలని, పేదలందరికీ వెంటనే ఇళ్ల మంజూరు చేయాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి సిర్పంగి స్వామి డిమాండ్ చేశారు.మండలపరిధిలోని పులిగిల్ల గ్రామంలో సీపీఐ(ఎం) పోరుబాట కార్యక్రమం సందర్భంగా గ్రామంలో సర్వే నిర్వహించారు. గ్రామంలో అనేకమంది పేదలకు సరైన ఇంటి వసతి లేక తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారన్నారు. పటేల్ కుంట నుండి రాముని చెరువు



వరకు గల కాలువకు మరమ్మతులు చేపట్టాలని, కాలువలో పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని,చెట్లను తొలగించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) గ్రామశాఖ కార్యదర్శి బుగ్గ చంద్రమౌళి, సహాయ కార్యదర్శి మారబోయిన నర్సింహ, నాయకులు వడ్డమాని వెంకటయ్య, దొడ్డి యాదగిరి, వేముల అమరెందర్, బొడ్డు రాములు, వేముల ముత్తయ్య, మారబోయిన ముత్యాలు,వడ్డమాని మధు, వేముల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

గుండాల మండలానికి సాగునీరందించాలి

నల్లగొండడెస్క్ : నవాపేట రిజర్వాయర్ నుండి గుండాల మండలానికి సాగునీరందించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సీపీఐ(ఎం) పోరుయాత్రలో భాగంగా గుండాల మండలంలోని సాగునీటి కాలువలను ఆపార్టీ జిల్లా ప్రతినిధుల బృందం పరిశీలించింది.అనంతరం మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ దశాబ్దాలుగా గుండాల మండల వెనకబాటుకు పాలకవర్గాలే ప్రధాన కారణమని విమర్శించారు.గుండాల మండలంలో



విద్య,వైద్యం రంగాలలో మౌలిక సదుపాయాలు కల్పనలో ప్రభుత్వ చిన్నచూపు వల్ల ప్రజలు ప్రయివేట్ వైపు వెళుతున్నారన్నారు.సాగునీటి కాలువలు నిర్మించి పదేండ్లు దాటినా సాగునీరందించడంలో చిత్తశుద్ధి లేదన్నారు.పాలకుల నిర్లక్ష్యం వల్ల కాలువలు కంపచెట్లతో నిండిపోయాయని,చిన్న కాల్వలు తూములు నిర్మాణం అర్ధాంతరంగా ఆగిపోయిందని విమర్శించారు. అందుకే గత పాలకులకు ప్రజలు గుణపాఠం చెప్పారన్నారు. జిల్లావ్యాప్తంగా ఉన్న స్థానిక ప్రజాసమస్యల పరిష్కారం కోసం సీపీఐ(ఎం) పోరాయాత్ర చేపట్టామని, సమస్యలు పరిష్కారం అయ్యే వరకు గ్రామ,మండల స్థాయిలో పోరాటాలు,ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాటూరి బాలరాజు,దాసరి పాండు,రైతు సంఘం జిల్లా నాయకులు పైళ్ల యాదిరెడ్డి, మండల కార్యదర్శి మద్దెపురం రాజు, పోతరబోయిన సత్యనారాయణ,ఎండి ఖలీల్, బాలయ్య, లింగయ్య యాకన్న, సోమయ్య పాల్గొన్నారు.

ప్రజాపాలనంటే కారం చల్లి కొట్టడమా?

- బీఆర్ఎస్ కార్యకర్తలపై పోలీసుల దాడి హేయం
- గుట్ట సీఐని సస్పెండ్ చేయాలి
- డీసీసీబీ మాజీ చైర్మెన్ గొంగిడి మహేందర్‌రెడ్డి



నవతెలంగాణ-యాదగిరిగుట్ట

ప్రజా పాలన చేపడతామని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ థర్డ్ డిగ్రీ ప్రయోగించి కారంచల్లి కొట్టించడమే ప్రజాపాలన అని డీసీసీబీ మాజీ చైర్మెన్ గొంగిడి మహేందర్‌రెడ్డి ప్రశ్నించారు.శనివారం గుట్టలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ తెలంగాణ తల్లి విగ్రహం వద్ద విగ్రహం కనపడకుండా దుకాణాలను కాంగ్రెస్ నాయకుల పోద్భలంతో ఏర్పాటు చేస్తుంటే అడ్డుకున్న బీఆర్ఎస్ నాయకులపై అక్రమ కేసులు బనాయించి కారం చల్లి చితకబాదడం విడ్డూరంగా ఉందన్నారు.యాదగిరి గుట్ట పోలీసుల చర్యను ఖండిస్తున్నామ, సంఘటనకు బాధ్యులైన స్థానిక సీఐ రమేష్‌తో పాటు పోలీసులను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.గత పదేండ్లలో తాము ఫ్రెండ్లీ పోలీసులు తయారు చేస్తే కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి మళ్లీ వెనకటి రోజులు తీసుకువచ్చిందని దుయ్యబట్టారు. పాత కేసులు తిరగతోడి బీఆర్ఎస్ నాయకులను ఇబ్బంది పెడుతున్నారన్నారు.చట్టం ప్రకారం నడుచుకోకుంటే పోరుబాట పట్టడం ఖాయమని హెచ్చరించారు.ఎమ్మెల్యే బీర్లఐలయ్య కక్షసాధింపు చర్యలు మానుకోవాలని హితవు పలికారు.ఈ సమావేశంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కర్రె వెంకటయ్య, మాజీ మార్కెట్‌కమిటీ చైర్మెన్ గడ్డమీద రవీందర్,పీఏసీఎస్ చైర్మెన్ ఇమ్మడి రాంరెడ్డి, పట్టణ అధ్యక్షుడు పాపాట్ల నరహరి,నాయకులు ఆరే యాదగిరి, మిట్టవెంకటయ్య, గడ్డం చంద్రం, ఆరే శ్రీధర్,ముక్కెర్ల సతీష్‌యాదవ్,వాసం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

నిరుపేదల అభివృద్ధే లక్ష్యంగా ప్రభుత్వ ప్రణాళికలు

- ప్రభుత్వవిప్ బీర్ల ఐలయ్య

నవతెలంగాణ-ఆలేరుటౌన్

పేదల అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం ప్రణాళిక రూపొందిస్తుందని రాష్ట్ర ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. ఆలేరు మండలం గుండ్లగూడెం గ్రామంలో శనివారం నూతనంగా నిర్మించిన పాలసేకరణ కేంద్రాన్ని ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు.రూ.15 లక్షలతో ఏర్పాటుచేసిన సీసీరోడ్లను ప్రారంభించి మాట్లాడారు. పాలఉత్పత్తిదారుల, పాడి రైతుల అభివృద్ధి కొరకు కృషి చేస్తానన్నారు.ఈ కార్యక్రమంలో ఆలేరు, యాదగిరిగుట్ట ఎంపీపీలు గంధమల్ల అశోక్, చీర శ్రీశైలం, ఎంపీడీవో సత్య ఆంజనేయ ప్రసాద్, ఎంపీఓ ఎం ఏ సలీం, మదర్ డెయిరీ సెక్రెటరీ, చైతన్య పాల సంఘం చైర్మెన్ మైదం రంగయ్య, కాంగ్రెస్ మండల పట్టణ అధ్యక్షులు కే.వెంకటేశ్వరరాజు, ఎంఏ ఎజాజు, మాజీ సర్పంచ్ దూసరి విజయ, గ్రామ శాఖ అధ్యక్షులు దూసరి ఆంజనేయులు, మండల ప్రధాన కార్యదర్శి దూసరి మురళీధర్, కలకుంట్ల లోకేష్, జూకంటి సంపత్, సీహెచ్.కృష్ణయ్య, స్థానికులు జూకంటి పౌల్, రమేష్, ఇసాక్, కోల లింగం, పాడి రైతులు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

మహిళలు పోలీస్ స్టేషన్‌కి వెళ్లకుండా ఈ మెయిల్, వాట్సాప్ ద్వారా ఫిర్యాదు చేయొచ్చు

- జిల్లా సివిల్ జడ్జి శ్రీవాణి



నవతెలంగాణ-సూర్యాపేట

మహిళలు పోలీస్ స్టేషన్ కి వెళ్లకుండా ఇంటి నుండే ఈ మెయిల్, వాట్సాప్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చని జిల్లా సివిల్ జడ్జి, చీఫ్ జ్యూడిషల్ మేజిస్ట్రేట్ ,జిల్లా న్యాయ సేవా సంస్థ సెక్రెటరీ శ్రీవాణి తెలిపారు. జిల్లా సంక్షేమ శాఖ అధికారి వెంకటరమణ ఆధ్వర్యంలో జిల్లా న్యాయ సేవా సంస్థ తో కలిసి శనివారం స్థానిక వికాస్ ఫార్మసీ కళాశాలలో నిర్వహించిన నూతన భారత న్యాయ చట్టలపై అవగాహనా కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. భారతీయ న్యాయ సంహిత గురించి అవగాహనా కల్పిస్తూ మహిళలకు ఉచిత న్యాయ సహాయం గురించి తేలిపారు. కొత్త చట్టలలో శిక్షలు, జరిమానాలా పరిధి పెంచిన వాటి గురుంచి వివరించారు. అదే కార్పొరేట్ కళాశాలలో ఉన్నటువంటి ర్యాగింగ్‌కి సంబంధించిన యాంటీ ర్యాగింగ్ చట్టం, ద్విచక్ర వాహనాలపై ముగ్గురు ప్రయాణిస్తే విధించే శిక్షల గురించి తెలియచేశారు. మహిళా సాధికారత కేంద్రం వారి 100 రోజులు ప్రత్యేక అవగాహనా కార్యక్రమంలో భాగంగా కొత్తగా వచ్చినటువంటి భారత న్యాయ చట్టల గురించి కళాశాలలో అవగాహనా కార్యక్రమం ఏర్పాటు చేయడం అభినందనీయం అని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కె సురేష్, లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ సత్యనారాయణ పిల్లే , బొల్లెద్దు వెంకటరత్నం, పి వాణి జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ సీడీపీఓ లు, మహిళా సాధికారత కేంద్రం సిబ్బంది, షి టీమ్,డీసీపియూ సిబ్బంది,సఖి సిబ్బంది భరోసా సిబ్బంది ,కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

దేశాభివృద్ధిలో బాబు జగ్జీవన్ రామ్ పాత్ర కీలకమైనది

- మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ



నవతెలంగాణ-సూర్యాపేట

దేశంలో స్వాతంత్ర ఫలాలు ప్రతి ఒక్కరికి అందిచడంలో దేశ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ విశేష కృషి చేశారని మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమళ్ళ అన్నపూర్ణ, మాజీ జెడ్పిటిసి జిడి బిక్షంలు అన్నారు. బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి సందర్భంగా శనివారం స్థానిక కొత్త బస్టాండ్ వద్ద ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ దళిత బహుజనుల అభ్యున్నతికి ఎంతగానో కృషి చేశారన్నారు. భారతదేశ అభివృద్ధిలో బాబు జగ్జీవన్‌రామ్ చెరగని ముద్ర వేసి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచారని కొనియాడారు. బాబు జగ్జీవన్ రామ్ ఆశయాలను యువత ఆదర్శంగా తీసుకొని వాటి సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ చింతలపాటి భరత్ మహాజన్, ఎమ్మార్పీఎస్ నాయకులు యాతాకుల రాజయ్య, బోడ శ్రీరాములు, వలపట్ల దయానంద్, నెమ్మది కృష్ణ కలకొండ శ్యాంసన్, గట్ల మురళి తదితరులు పాల్గొన్నారు.



రైతు ప్రయోజనాల కోసమే వ్యవసాయ సహకార సంఘాలు

- డీసీసీబీ డీసీఎంఎస్ డైరెక్టర్ గుడిపాటి సైదులు

నవతెలంగాణ-తుంగతుర్తి

రైతులు చేయి చేయి కలిపి సమిష్టిగా ముందడుగు వేస్తేనే ప్రయోజనాలు పొంది అభివృద్ధి సాధించగలుగుతారని ఉమ్మడి నల్గొండ జిల్లా డీసీసీబీ డీసీఎంఎస్ డైరెక్టర్ గుడిపాటి సైదులు అన్నారు. శనివారం 102 వ అంతర్జాతీయ వ్యవసాయ సహకార సంఘ దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరించి మాట్లాడారు.ఈ మేరకు సహకార సంఘాల ఉద్యమం,ఆశయాలు,లక్ష్యాల గురించి ప్రజలలో చైతన్యం కలిగించడం కోసం ఈ దినోత్సవం జరుపుకుంటామని, అదేవిధంగా సహకార సంఘాల ఏర్పాటుతో రైతులకు రుణ సౌకర్యం అందుబాటులోకి వచ్చింది అన్నారు.సహకార సంఘాన్ని బలోపేతం చేయడం కోసం పాలకవర్గం కృషి చేయాలని రైతులకు ఎరువులు విత్తనాలు అందుబాటులో ఉంచామన్నారు. త్వరలో ప్రభుత్వం రైతులందరికీ రుణమాఫీ చేయనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్లు యాదగిరి,రామచంద్రు, మజీదు, బిక్షంరెడ్డి, రవీందర్‌రెడ్డి, యాకయ్య, చాంప్ల నాయక్ అసిస్టెంట్ మేనేజర్ షరీఫ్ సొసైటీ సీఈఓ వెంకటేశ్వర్లు సొసైటీ సిబ్బంది యాదగిరి, మహేష్, ఉమేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాప్రతినిధుల ఆత్మీయ సమ్మేళనం

- పూర్తయిన ఎంపీటీసీల పాలన
- ఎంపీపీ, ఎంపీటీసీలకు ఘన సన్మానం



నవతెలంగాణ-తిరుమలగిరి సాగర్

ఎంపీటీసీల పాలన ముగియడంతో శనివారం స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాల యంలో ఎంపీపీ అంగోతు భగవాన్ నాయక్ అధ్యక్షతన, ఇన్‌చార్జి ఎంపీడీఓ రమేష్ ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ ఎంసి కోటిరెడ్డి హాజరై ఎంపీపీ, జెడ్పీటీసీ, ఎంపిటీసీ, కో ఆఫ్షన్ సభ్యులను ఘనంగా సన్మానించి జ్ఞాపికలు అందజేశారు. ఈసందర్భంగా ఎంపీపీ, ఎంపీటీసీ సభ్యులు,మాజీ సర్పంచులు, ప్రాదేశిక సభ్యులను ఒకరికొకరు ఆత్మీయంగ కలుసుకున్నారు. ఐదేండ్ల కాలంలో తాను చేసిన అభివృద్ధిని ఎంపీపీ వివరించారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు ప్రజలకు వారధిగా పనిచేసినప్పుడే ప్రజా ప్రతినిధులకు గుర్తింపు ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటీసి సూర్య, ఎంపిటిసిలు పుట్లూరి రాజశేఖర్ రెడ్డి, అంగోతు అమ్లీ, రామ నర్సమ్మ, బార్గవి, సుజాత, రాకేశ్ , కాశయ్య ,స్వాతి, కోఆప్షన్ మెంబర్ ఎస్ కె రహీం మాజీ సర్పంచ్ పెంకిస్ పాపిరెడ్డి, నాయకులు వెంపటి శ్రీనివాస్, జటావత్ లాలునాయక్, అంగోత్ బాలునాయక్, అంగోత్ పాండునాయక్ ,రమావత్ బగ్గు నాయక్, కోట్యానాయక్, కెళావత్ నగేష్ నాయక్, బీలునాయక్, అనుముల అంజి ,బాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రధానోపాధ్యాయురాలుకు ఆత్మీయ వీడ్కోలు సన్మానం



నవతెలంగాణ-పెద్దవూర

నల్గొండ జిల్లా పెద్దవూర మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో14ఏళ్ళు విధులు నిర్వహించి, ఇటీవల బదిలీపై అదే మండలం లోని కుంకుడు చెట్టు తండా వెళుతున్న కుంభా పార్వతి మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల లో గెజిటెడ్ హెచ్, ఎంఈఓ తరి రాము ఉపాధ్యాయులు గ్రామస్తులు ఆధ్వర్యంలో ఆత్మీయ వీడ్కోలు సన్మాన కార్యక్రమాన్ని శనివారం పాఠశాల లో శనివారం ఘన సన్మానం చేశారు.ఈసందర్భంగా ఎంఈఓ తరి రాము మాట్లాడుతూ గత 14 ఏళ్లుగా పెద్దవూర ప్రాథమిక పాఠశాలలో పనిచేసిన కుంబా పార్వతి చేసిన సేవలను కొనియాడారు. పాఠశాల అభివృద్ధి, విద్యార్థుల నమోదు విషయంలో బాధ్యతగా విధులు నిర్వహించారని కొనియాడారు. తోటి ఉపాధ్యాయులతో జ్ఞాపకాలు గుర్తు చేసుకున్నారు. పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు గ్రామస్తులు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు.వెంకట రమణ, బ్యూలా,చంద్ర మౌళి,రాములు,నరేందర్ తదితరులు ఉన్నారు.

బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా గడ్డం నర్సింహా

మోత్కూర్ :బీసీసంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య శనివారం బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా గడ్డం నర్సింహను ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా నర్సింహ మాట్లాడుతూ తనను బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమించిన బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్.కృష్ణయ్యకు, కోఆర్డినేటర్ ర్యాగా అరుణ్‌కుమార్‌కు కృతజ్ఞతలు తెలిపారు. బీసీ విద్యార్థి యువజన సంఘంలో 23 ఏండ్లుగా పని చేసినందుకు అవకాశం ఇచ్చిన పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమసంఘం అధ్యక్షులు ఎర్ర సత్యం, రాష్ట్ర కార్యదర్శి కూనూరు నర్సింహా,బీసీ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు నీల వెంకటేశం, రాష్ట్ర నాయకులు గద్ద ఆనంద్, లింగమల్లు, ఈశ్వర్ పాల్గొన్నారు.

ఆర్మ్‌స్ట్రాంగ్‌ను హత్యచేసిన దుండగులను కఠినంగా శిక్షించాలి

- బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేడి ప్రియదర్శిని



నవతెలంగాణ-చిట్యాలటౌన్

బహుజన్ సమాజ్ పార్టీ తమిళనాడు రాష్ట్ర అధ్యక్షుడు కె.ఆర్మ్‌స్ట్రాంగ్‌ను హత్యచేసిన వారిని కఠినంగా శిక్షించాలని ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేడి ప్రియదర్శిని శనివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. పెరంబూదుర్‌లోని తన ఇంటి సమీపంలో కొందరు పార్టీ కార్యకర్తలతో ఆర్మ్‌స్ట్రాంగ్ మాట్లాడుతుండగా, ఆరుగురు దుండగులు దాడి చేసి ఆర్మ్‌స్ట్రాంగ్‌ను చంపారని పేర్కొన్నారు. దేశంలో బీజేపీ అధికారం లోకి వచ్చాక మత పరమైన, కుల వివక్షతో కూడిన హత్యలు పెరిగాయని, ప్రశ్నించే వారిపై దాడులు, ఎస్సి, ఎస్టీ, బీసీ, మైనారిటీ లపై, మహిళలపై దాడులు పెరిగాయని పేర్కొన్నారు. హత్య చేసిన వారిని కఠినంగా శిక్షించాలని కోరారు

ప్రయివేటు, కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఫీజులను నియంత్రించాలి



దేవరకొండ:ప్రైవేటు మరియు కోర్పొరేట్ విద్యాసంస్థల్లో ఫీజులను నియంత్రించాలని, ప్రభుత్వ నిబంధనలను పాటించని విద్యాసంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఆకారపు నరేష్ డిమాండ్ చేశారు. స్థానిక ఆ సంఘం కార్యాలయంలో శనివారం జరిగిన డిజన్ కమిటీ సమావేశంలో అయన పాల్గొని మాట్లాడారు. ప్రైవేటు, కార్పొరేట్ విద్యాసంస్థలు విచ్చలవిడిగా ప్రభుత్వ నిబంధనలను తుంగలోతొక్కి ఫీజుల దోపిడీకి పాల్పడుతున్నారని ఆరోపించారు. పాఠశాలలో పాఠ్యపుస్తకాల అమ్ముతున్న వారి పైన, పర్మిషన్ లేని పాఠశాలలపై మరియు సిబిఎస్ సిలబస్ పేరుతో తల్లిదండ్రుల ను మోసం చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని విద్యాశాఖ అధికారులను కోరారు, ఫీజులు కట్టలేక విద్యార్థుల తల్లిదండ్రులు ఇబ్బందులు పడుతుంటే విద్యాశాఖ అధికారులు మాత్రం ఫీజులను నియంత్రించడంలో పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తూ అట్టి విద్యాసంస్థలను ప్రోత్సహించడం సరైంది కాదన్నారు. విద్యాసంస్థలు ప్రారంభమైన ప్రభుత్వ పాఠశాలలు సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నాయన్నారు. ప్రభుత్వాలు పాలకులు మారిన పేద మధ్యతరగతి విద్యార్థుల జీవితాలు మారడం లేదన్నారు. విద్య హక్కు చట్టం అమలు చేసి ఎస్సీ ఎస్టీ బీసీ విద్యార్థులకు న్యాయం చేయాలన్నారు. ఈ సమావేశంలో ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్ష,కార్యదర్శులు రమావత్ లక్ష్మణ్ నాయక్, బుడిగ వెంకటేష్,రాహుల్, రవి, రాము, చరణ్, లోకేష్, రాకేష్, నాని తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
ఆదివారం | జులై 07, 2024 | www.navatelangana.com

ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు విచారణ చేపట్టిన డీఎస్పీ రవి

నవతెలంగాణ-నూతనకల్

మండల పరిధిలోని చిల్పకుంట్లలో గత నెల రోజుల క్రితం బోరుబావిలో మోటర్‌ను పూడిచిన విషయంలో బిక్కి అనసూయ పై బత్తుల విజయలక్ష్మి ఫిర్యాదు చేసిన కేసు నమోదు కాగా శనివారం సూర్యాపేట డి.ఎస్.పి రవి సంఘటన స్థలానికి చేరుకొని పూర్తి విచారణ చేపట్టినట్లు తెలిపారు. వారి వెంట స్థానిక ఎస్సై జయ సైదులు పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

విద్యారంగ సమస్యల పరిష్కారానికి పోరాటాలు

నవతెలంగాణ-చండూరు

విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం పోరాటాలను ఉధృతం చేయాలని ఏఐఎస్ఎఫ్ మాజీ జిల్లా అధ్యక్షులు నలపరాజు సతీష్ కుమార్ అన్నారు. శనివారం చండూరు లో సీపీఐ కార్యాలయంలో నిర్వహించిన మండల కమిటీల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ విద్యా రంగంలో ఉన్న సమస్యలను విద్యార్థు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని, కార్పొరేట్ ప్రైవేటు విద్యాసంస్థల్లో అధిక ఫీజులను అరికట్టాలని కోరారు.. ఈ కార్యక్రమంలో ఆ సంఘర్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బరిగేల వెంకటేష్ ఏఐటీయూసీ మండల కార్యదర్శి దోటి వెంకన్న జిల్లా సహాయ కార్యదర్శి ఈరిగి ప్రవీణ్ జిల్లా ఉపాధ్యక్షుడు గడ్డం నవీన్ ఏఐఎస్ఎఫ్ మండల కార్యదర్శి కురుపటి పరమేష్ మండల కార్యదర్శి కొండేటి సాయి పల్లచరణ్ గంటా శివరాం రాజు నిఖిల్ పవన్ స్వామి తదితరులు పాల్గొన్నారు.



ఖమ్మంక్రాస్ రోడ్డును భగత్‌సింగ్ సెంటర్‌గానే కొనసాగించాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గసభ్యులు మేదరమెట్ల వెంకటేశ్వర్‌రావు

నవతెలంగాణ-కోదాడరూరల్

పట్టణంలోని ఖమ్మంక్రాస్ రోడ్డును భగత్‌సింగ్ సెంటర్‌గానే కొనసాగించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యవర్గ సభ్యులు మేదరమెట్ల వెంకటేశ్వర్‌రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శనివారం పట్టణంలో ఆ పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఖమ్మం క్రాస్‌రోడ్‌లో ఉన్న భగత్‌సింగ్ విగ్రహానికి పూలమాలలేసి విగ్రహం ముందు నిరసన తెలియజేసి మాట్లాడారు.40 ఏండ్ల కింద భగత్‌సింగ్ విగ్రహాన్ని ఆపార్టీ ఆధ్వర్యంలో నిర్మాణం చేయడం జరిగిందని, నాటి నుండి నేటి వరకు ఆ సెంటర్‌ను భగత్‌సింగ్ సెంటర్‌గా నామకరణం చేశామన్నారు.దేశ స్వాతంత్ర్యం కోసం బ్రిటీష్ ప్రభుత్వాన్ని గడగడలాడించిన మహానాయకుడు భగత్‌సింగ్ అన్నారు.ఆయన జాతీయ నాయకుడిగా ప్రపంచ స్థాయిలో గుర్తించిన యువకిశోరమన్నారు.భగత్‌సింగ్ పట్టణంలో విగ్రహాన్ని నిర్మాణం చేసిన నాటి నుండి నేటి వరకు పట్టణంలో ఉన్న పార్టీలకతీతంగా వివిధ రాజకీయ పార్టీల నాయకులు, మేధావులు, విద్యార్థిసంఘాలు,దళితసంఘాలు, యువజనసంఘాలు, ఆయన వర్ధంతులు, జయంతుల సందర్భంగా పూలమాలలేసి నివాళు లర్పిస్తున్నట్టు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ పట్టణ కార్యదర్శి ఎం.ముత్యాలు, పార్టీ టౌన్ కమిటీ సభ్యులు దాసరి శ్రీనివాస్, సీహెచ్.బీమయ్య, జి.మరియున్న, నక్క గోపి, గంట నాగరాజు, ప్రజాసంఘాల నాయకులు షేక్‌జానీ,షేక్‌ఖాజా,శరబంధరెడ్డి, తిరుపయ్య ఉపేందర్, సైదులు, వెంకన్న, రాములు, తదితరులు పాల్గొన్నారు.



మృతురాలి కుటుంబానికి బియ్యం పంపిణీ

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు పట్టణంలో ఇటీవల జంగాల కాలనీకి చెందిన పడతం పీపమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా మృతురాలి కుటుంబాన్ని పీఏసీఎస్ వైస్‌చైర్మెన్ చింతకింది చంద్రకళ, లయన్ డాక్టర్ చింతకింది మురహరి దంపతులు పరామర్శించి, ప్రగాఢసానుభూతి తెలిపారు.తక్షణ సహాయంగా కుటుంబానికి 50 కిలోల బియ్యం పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మృతురాలి కుటుంబసభ్యులు, కాలనీవాసులు పాల్గొన్నారు.



చిన్నారుల నృత్యాన్ని వీక్షించిన ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు మండల కేంద్రంలో శనివారం రాత్రి పద్మావతి గార్డెన్‌లో చిన్నారుల నృత్యాన్ని ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య వీక్షించారు. ముత్యాన్ని తిలకిస్తూ మంత్రముద్ధడయ్యాడు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నృత్యకళను పెంపొందించేందుకు కృషి చేస్తానన్నారు. నృత్యాన్ని ప్రోత్సహిస్తున్న డాన్స్ మాస్టరు వీణను అభినందించారు. డైనమిక్ లీడర్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అని, ప్రజా నాయకుడని టీపీసీసీ కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి అన్నారు.విద్యార్థులకు నృత్యం నేర్పించిన వేణుమాస్టర్‌ను అభినందించారు.సీఐ కొండల్‌రావు మాట్లాడుతూ చిన్నారుల నృత్యం అలరించిందన్నారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు అండెం సంజీవరెడ్డి మాట్లాడుతూ టీవీలో సినిమాలు వచ్చాక తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలు మూలాన పడుతున్నాయన్నారు. నృత్యం, ఇతరకళలను కాపాడుకోవాలన్నారు.నృత్యం చేసిన విద్యార్థులను అభినందించారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడడానికి ఆట ,పాట ఎంతో ఉపయోగపడిందని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్సై జి.వెంకట శ్రీను, కాంగ్రెస్ నాయకులు ఎంఏ ఎజాజ్ , వెంకటేశ్వరరాజు, నీలంపద్మవెంకటస్వామి, సుంకరివిక్రం చిన్నారులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



శ్రీ సాయి దత్త ఆశ్రమ పీఠాధిపతి వర్ధంతి కార్యక్రమం

నవతెలంగాణ-మిర్యాలగూడ

రైల్వే కాలనీ శ్రీ సాయి దత్త ఆశ్రమ పీఠాధిపతి శ్రీ కాకాని ఈశ్వరమ్మ మాతాజీ వర్ధంతి కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఆలయ ఆవరణలోని ఈశ్వరమ్మ మాతాజీ విగ్రహానికి పంచామృత అభిషేకాలు జరిపిన అనంతరం ప్రత్యేక పూజలు చేశారు. పట్టణం పరిసర ప్రాంతాల నుంచి భక్తులు పాల్గొని నివాళులర్పించారు. ఆలయ అధ్యక్ష కార్యదర్శులు గుండ శ్రీనివాస్, గుడుగుంట నరేందర్, మట్టయ్య సోమన్న జగన్నాధ రావు జానకి రాముడు.. పద్మా భాగ్యలక్ష్మి భవాని విక్రం... వెంకన్న అంజిబాబు చంద్రకాంత్ తదితరులు పాల్గొన్నారు.

కాస్మోటిక్, మెస్ చార్జీలు పెంచాలి

- కేవీపీఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు బొట్టు శివకుమార్

నవతెలంగాణ-చండూరు

పెరిగిన ధరలకు అనుగుణంగా కాస్మోటిక్ మెస్ ఛార్జీలు పెంచాలని, సొంత భవనాలు నిర్మించాలని కేవీపీఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు బొట్టు శివకుమార్ డిమాండ్ చేశారు. శనివారం చండూరు మండల కేంద్రంలో సాంఘిక సంక్షేమ, వెనుకబడిన తరగతుల హాస్టలను ఆ సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెరిగిన ధరలకు అనుగుణంగా కాస్మోటిక్ మెస్ ఛార్జీలు పెంచాలని, సొంత భవనాలు నిర్మించాలని, నాణ్యమైన భోజనం అందించాలని కోరారు. విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వాలు పాలకులు మారిన సంక్షేమ హాస్టల్లో తీరు మారలేదని, వానొస్తే వలవల, గాలివస్తే గలగల తీరుగా ఉందని, హాస్టల్లకు ప్రహరి గోడలు అస్తవ్యస్తంగా ఉన్నాయని అన్నారు. గేట్లు లేక పాములు తేళ్లు వస్తున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పొట్టి పాక శివ, కురుపాటి అశోక్ , ఇరిగి నరసింహ, యాకోబ్ ,శ్రీను, తదితరులు పాల్గొన్నారు.



త్రిపుల్‌ఐటీ మణిపూర్‌కు టైం స్కూల్ విద్యార్థిని ఎంపిక

నవతెలంగాణ-హాలియా

ఐఐటి ఫలితాలలో హాలియా పట్టణంలోని టైం స్కూల్ విద్యార్థిని జటావత్ భాగ్యలక్ష్మి ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపాల్ కత్తి కోటిరెడ్డి తెలిపారు. శనివారం స్థానిక పాఠశాలలో విద్యార్థిని శాలువాతో సన్మానించి అభినందించారు.ర్యాంకును సాధించిన విద్యార్థిని పాఠశాల డైరెక్టర్ మంద నరేందర్‌రెడ్డి, ఉపాధ్యాయ బృందం కూడా శుభాకాంక్షలు తెలిపారు.



పటేల్‌గూడెంలో పాల సొసైటీ ఎన్నిక

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు మండలం పటేల్ గూడెం పాల సొసైటీ సంఘం చైర్మెన్‌గా శనివారం బండ్రు సిద్ధమ్మను ఎన్నుకున్నారు. డైరెక్టర్లుగా కొండం స్వప్న, బండకాడి శివాణి, నిడిగొండ సంధ్య 7 గురు పాత డైరెక్టర్‌లు ఎన్నికయ్యారు. నూతనంగా ఎన్నికైన డైరెక్టర్లకు మాజీ ఎంపీటీసీ పిక్క శ్రీనివాస్ అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు.

ఫుడ్ సేఫ్టీ అధికారుల దాడులు

- వైన్‌షాపులు, హోటళ్లపై ఆకస్మిక తనిఖీ
- ఎఫ్ఎస్ఎస్ఏఐ లైసెన్సు లేనియెడల ఐదు లక్షల జరిమానా
- జోనల్ ఫుడ్ కంట్రోలర్ వి.జ్యోతిర్మయి

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

నల్గొండ పట్టణంలోని పలు వైన్ షాపులు, హెూటల్స్ పై, జోనల్ ఫుడ్ కంట్రోలర్ వి. జ్యోతిర్మయి, నల్గొండ ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ పి. స్వాతి తో కలిసి ఆకస్మిక దాడులు జరపగా వైన్ షాప్ యజమానుదారులు ప్రభుత్వం నిబంధనలకు విరుద్ధంగా ఎఫ్ ఎస్ ఎస్ ఏ లైసెన్స్ అనుమతులు లేకుండా విక్రయాలు జరుగుతున్నందున నోటీసులు ఇవ్వడం జరిగింది. వాళ్ల అమ్మే ఆల్కహాల్ కూడా ఆహార పరిరక్షణ ప్రమాణాల చట్టంలోకు అనుకూలంగా లేవని అనుమానించి వివిధ రకాల ఆల్కహాల్ శాంపుల్స్ ని సేకరించడం జరిగింది. శాంపుల్స్ నివేదికల ఆధారంగా వారి మీద తీవ్రతను బట్టి చట్టపరమైనటువంటి చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. అలాగే కల్తీ మద్యం గాని, మద్యం ను మిస్ బ్రాండింగ్ చేసి అమ్మినట్లయితే కూడా చట్టపరమైనటువంటి కేసులు, శిక్షలు ఉంటాయని, అలాగే ప్రతి వైన్స్ వ్యాపారదారుడు ఎఫ్ఎస్ఎస్ఏఐ లైసెన్సు తప్పనిసరిగా పొందాలని లేనియెడల ఐదు లక్షల జరిమానాలతో పాటు ఆరు నెలల జైలు శిక్ష ఉంటుందని హెచ్చరించారు.



మంత్రి సీతక్కను కలిసిన ఎమ్మెల్యే సామేలు

నవతెలంగాణ-తుంగతుర్తి

పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి సీతక్కను హైదరాబాద్ సెక్రటేరియట్ లో శనివారం తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ కలిసి నియోజకవర్గంలో అభివృద్ధి పనులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.ఈ మేరకు నియోజకవర్గంలో గ్రామ పంచాయతీల రోడ్ల నిర్మాణం కొరకు 230 కోట్ల నిధుల మంజూరి కొరకు ప్రతిపాదనలు మంత్రికి అందజేశారు.తుంగతుర్తి నియోజకవర్గం అభివృద్ధిలో చాలా వెనుకబడి ఉందని ముందుకు సాగేలా నిధులు మంజూరు చేయాలని కోరారు.ఈ మేరకు మంత్రి సీతక్క సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు.



బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయునికి ఆత్మీయవీడ్కోలు సన్మానం



నవతెలంగాణ-పెద్దవూర

మండలంలో రామన్నగూడెం ఉన్నత పాఠశాలలో12ఏళ్ళు విధులు నిర్వహించి, ఇటీవల బదిలీపై త్రిపురారం మండలానికి బదిలీ పై వెళ్లిన సందర్భంగా రామన్నగూడెం గ్రామస్తులు ఉపాధ్యాయుడు మేదరి దేవేందర్‌ను ఉపాధ్యాయులు గ్రామస్తులు శనివారం ఆత్మీయ వీడ్కోలు సన్మాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ గత 12 ఏళ్లుగా రామన్న గూడెం ప్రాథమిక పాఠశాలలో పనిచేసిన మేదరి దేవేందర్ సేవలను కొనియాడారు. పాఠశాల అభివృద్ధి, విద్యార్థుల నమోదు విషయంలో బాధ్యతగా విధులు నిర్వహించారని కొనియాడారు. తోటి ఉపాధ్యాయులతో జ్ఞాపకాలు గుర్తు చేసుకున్నారు. పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు గ్రామస్తులు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం లో ప్రధానోపాధ్యాయులు మేదరి దేవేందర్, అంగన్వాడీ టీచర్ మేకల పద్మ గ్రామస్తులు గుంటుక సైదిరెడ్డి, నక్కల మట్టరెడ్డి, వంగూరి గంగయ్య, తన్నీరు సాంబయ్య, సతీష్, పగడాల వెంకట్‌రెడ్డి, నక్క ముత్యాలు, ఉడత మహేష్, నక్క వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

కొత్త చట్టాలపై ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలి

నవతెలంగాణ-సూర్యాపేట రూరల్

కొత్త చట్టాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని డి ఎల్ ఎస్ ఏ సెక్రటరీ, సీనియర్ సివిల్ జడ్జి శ్రీవాణి అన్నారు. సూర్యాపేట మున్సిపాలిటీ పరిధిలోని 11వ వార్డు రాయని గూడెం గ్రామ సమీపంలో గల వికాస్ ఫార్మసీ కళాశాలలో కొత్త చట్టాలపై అవగాహన సదస్సుకు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు.శనివారం జిల్లా మహిళా సాధికారత సంకల్పం వారి ఆధ్వర్యంలో జులై 1 నుండి వచ్చిన కొత్త చట్టాలపై విద్యార్థిని, విద్యార్థులకు పూర్తి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి సురేష్, ఉమెన్ చైల్డ్ వెల్ఫేర్ ఆఫీసర్ వెంకటరమణ, చైతన్య, వికాస్ కాలేజీ ఫార్మసిటిక్స్ విభాగధిపతి డాక్టర్ జి నీలమ్మ,శైలజ, సుజాత, శృతి, నిత్యా, తులసి, నవీన్, మహేష్, బోధ నేతల సిబ్బంది విద్యార్థినీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



సింగపూర్‌లో కోదాడ వాసి మృతి

- బీచ్‌లో అలల ఉధృతికి కొట్టుకుపోయి మృతి
- పవన్ కోదాడలో అలుముకున్న విషాదఛాయలు

నవతెలంగాణ-కోదాడరూరల్

పట్టణానికి చెందిన చౌడవరపు పవన్ సింగపూర్‌లో మృతి చెందారు.శుక్రవారం సాయంత్రం స్నేహితులతో కలిసి పవన్ బీచ్‌కు వెళ్లి అలల ఉధృతికి కొట్టుకుపోయి మృతి చెందారు. కొద్ది రోజులుగా సింగపూర్‌లో పవన్ ఉద్యోగం చేస్తున్నారు.అలల ఉధృతి అంచనా వేయలేక గల్లంతయిన పవన్ మృతదేహాన్ని బయటకు తీసిన సింగపూర్ పోలీసులు మృతదేహాన్ని కోదాడకు తరలించేందుకు ప్రయత్నిస్తున్నారు.సింగపూర్ నుండి కుటుంబసభ్యులకు సమాచారం రావడంతో పట్టణంలో విషాదఛాయలు అలుముకున్నాయి.మృతదేహాన్ని తెలంగాణ రాష్ట్రానికి తీసుకొచ్చేందుకు కుటుంబ సభ్యులు ప్రయత్నాలు ముమ్మరం చేశారు.



జర్నలిస్టు రమణ కుటుంబానికి బాసటగా నిలిచిన తోటి జర్నలిస్టులు

- యూనియన్లకు అతీతంగా స్వతహాగా 66,500 అందజేత

నవతెలంగాణ-సూర్యాపేట రూరల్

నిరుపేద అయిన సీనియర్ జర్నలిస్టు రమణ అనారోగ్యంతో ఇటీవల మృతి చెందడంతో తోటి జర్నలిస్టులు ఆయన దశ దినకర్మ ఖర్చుల నిమిత్తం ఆయన కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందజేశారు. సహచర జర్నలిస్టులు రమణ స్వస్థలం సూర్యాపేట మండలం కేటి అన్నారం గ్రామానికి చేరుకొని ఆయన కుటుంబ సభ్యులను మరోసారి పరామర్శించి స్వతహాగా సమకూర్చిన రూ.66,500 లతో వారికి ఆర్థిక భరోసాను అందించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు వజ్జె వీరయ్య యాదవ్,ఐతగాని రాంబాబు గౌడ్,రాపర్తి మహేష్ గౌడ్,ఊటుకూరి రవీందర్,వల్దాస్ ప్రవీణ్,మడూరి బ్రహ్మచారి, రామకృష్ణ,వీరన్న నాయక్, మామిడి శ్రావణ్,వెంకట్ తదితరులు ఉన్నారు.



సకాలంలో బస్సులు నడిపించాలని విద్యార్థుల రాస్తారోకో

నవతెలంగాణ-రాజపేట

రాజపేట మండలం పుట్టగూడెం గిరిజనతండా, కొండేరు చెరువు గ్రామం చెందిన ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులుసకాలంలో బస్సులు నడిపించాలని కోరుతూ శుక్రవారం సాయంత్రం రాజపేట మహాత్మాగాంధీ కూడలి వద్ద రాస్తారోకో చేశారు. బస్సులను ఇతర వాహనాలను ఆపి ఆందోళన చేపట్టారు. సకాలంలో తమకు ఉదయం సాయంత్రం బస్సులను నడిపించాలంటూ నినాదాలు చేశారు.బస్సు డ్రైవర్ నచ్చజెప్పినప్పటికీ ఆందోళన విరమించలేదు. కాంగ్రెస్ యువజన విభాగం మండల శాఖ అధ్యక్షులు ఇంజ నరేష్ విద్యార్థులకు నచ్చజెప్పి ఈ సమస్యను వెంటనే పరిష్కరించాలని ఫోన్ ద్వారా ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య దృష్టికి తీసుకెళ్లారు. రెండు రోజుల్లో సమస్యను పరిష్కరిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చినట్లు ఇంజ నరేష్ తెలిపారు.దీంతో విద్యార్థులు ఆందోళన విరమించారు.



బీర్ల ఐలయ్యకి మంత్రి పదవి రావాలని ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-రాజపేట

రాజపేట మండలం రఘునాథపురం కాంగ్రెస్ నాయకులు శనివారం శ్రీ లక్ష్మీ నృసింహస్వామి వారిని దర్శించుకుని బీర్ల ఐలయ్యకు మంత్రి పదవి రావాలని దర్శనం చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు బింగి రమేష్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కటకం ప్రశాంత్,కటకం గణేష్, బల్ల మహేష్,సామల పరమేష్, మాడురి భారత్,గోలిభాను,గోలి కిరణ్ పాల్గొన్నారు.



ఎన్నెస్పీ కాలువ పనుల్లో నాణ్యతాలోపాలపై ఆర్డీఓకు ఫిర్యాదు

నవతెలంగాణ-హుజూర్‌నగర్

ఎన్నెస్పీ కాలువ పరిధిలోని 13వ బ్లాక్ కాలువ నిర్మాణ పనుల్లో నాణ్యత లోపించిందని సంబంధిత అధికారులు, కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకోవాలని ప్రజా కళాకారుడు బాదే నరసయ్య ఓయూ జేఏసీ నాయకుడు సోమగాని నరేందర్ శనివారం ఆర్డీఓకు శ్రీనివాస్‌కు ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలువ నిర్మాణ పనుల్లో నాణ్యత లేదని ఇసుక బదులు ఎర్ర ఇసుక వాడుతున్నారన్నారు.స్టోన్ క్రషర్ మిల్లుల నుండి డస్ట్ తీసుకొచ్చి వాడుతున్నారన్నారు. 100శాతం వాడాల్సిన సిమెంటును 25 శాతం కూడా వాడడం లేదన్నారు .నాసిరకం పనుల వల్ల కాలువలు కట్టలు తెగి రైతులు నష్టపోయే ప్రమాదం ఉందన్నారు. కాలువల అడుగున కూడా గుంతలు పడి నీటి ప్రవాహానికి అడ్డంకిగా మారుతాయన్నారు.ఈ కాలం నిర్మాణ పనుల్లో శాంపిల్స్ సేకరించి ల్యాబ్‌లో పరీక్షలు చేయించి సంబంధిత కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.



పంటల సాగు పరిశీలన

నవతెలంగాణ-చింతలపాలెం

మండలంలో వ్యవసాయ పంటల సాగును శనివారం జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్‌రెడ్డి పరిశీలించారు.రైతులకు వర్షాధార పంటలపై, ఆరుతడి పంటలపై, అంతర పంటలపై అవగాహన కల్పించారు. రైతులు ఎరువులు, పురుగుమందులు సరైన సమయంలో సరైన విధంగా వాడాలని తెలిపారు.ఈకార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి శ్రీనివాస్‌గౌడ్, ఏఈఓ రియాజ్, రైతులు పాల్గొన్నారు.



కాంగ్రెస్‌లో చేరిన కర్నాకర్

నవతెలంగాణ-ఆలేరు టౌన్

రాష్ట్ర ప్రభుత్వవిప్ బీర్ల ఐలయ్య ఆధ్వర్యంలో ఆలేరు బీఆర్ఎస్‌రైతు విభాగం కార్యదర్శి నాగిళ్ల కర్నాకర్‌రెడ్డి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సంక్షేమ పథకాలకు ఆకర్షితుడై శనివారం బీర్ల నివాసంలో కాంగ్రెస్‌లో చేరారు. ముఖ్యఅతిథిగా డీసీసీ అధ్యక్షులు అండెం సంజీవరెడ్డి హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో టిపిసిసి కార్యదర్శి జనగామ ఉపేందర్‌రెడ్డి,మండల పార్టీ అధ్యక్షుడు కొండరాజు వెంకటేశ్వరరాజు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఎంఏ ఎజాజ్, నాలుగవ వార్డు కౌన్సిలర్ గుత్తా శమంతా రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, వల్లెపు ఉప్పలయ్య, తుంగకుమార్, ఓట్కూరు సురేష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.